

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 01, జూలై 2025 | 16 పేజీలు




# గిరిజన గూడెలలో విద్యా పటిష్టతపై చిన్న చూపెందుకు...?



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

ఏజెన్సీ ప్రాంతాలలో రోజురోజుకీ కుంటుపడుతున్న విద్యా వ్యవస్థ బలోపేతంపై అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆగ్రహం చెందారు. మన్యంలో విద్యావ్యవస్థ అస్థిరతకు గురవుతున్న రాజకీయ పార్టీల నేతల మోనం ఎందుకని ప్రశ్నించారు.నేటి బాలలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ఏజెన్సీ ప్రాంత అలవెన్సు పొందుతూ,స్వార్థపూరిత ఆలోచనలతో పట్టణ ప్రాంతాల లగ్జరీ సౌకర్యాలను ఆశిస్తూ.. మారుమూల ప్రాంతాలలో పసిబిడ్డలకి ఓనమాలు దిద్దించడంలో కొండంత నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారనేది బహిరంగ రహస్యమే.ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య అడవి కాసిన వెన్నెలే... వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలే అధికంగా ఉన్నాయని ఆయన అన్నారు.

2వ పేజీలో...

ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

ఉపాధ్యాయులను నియమించాలని పిఓకు వినతిపత్రం

పని చేయుటకు రానంటున్నా ఉపాధ్యాయులుపై చర్యలు శూన్యం..

విద్యా వ్యవస్థ బలోపేతంపై రాజకీయ పార్టీల మోనమేందుకు..?

## ఆర్‌టిసి సైకిల్ స్టాండ్ అడ్డాగా

# బేరసారాలు..

2లక్షలకు ఆర్‌టిసిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

200 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల...

నిరుద్యోగులను మోసం చేస్తున్న దళారీలు

ఔట్ సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటన..

మేము ఎవరిని ఏజెంట్లుగా నియమించలేదు : ఆర్ ఏం..





2 లో..

హన్మకొండ బ్యూరో, జూన్ 30 ప్రభాత వార్త : ఆర్టీసీలో కండక్టర్లు, డ్రైవర్లు పోస్టులు ఔట్ సోర్సింగ్ విధానం పై తీసుకోవాలని యాజమాన్యం నిర్ణయించి ఔట్ సోర్సింగ్ ఏజెంట్ల ద్వారా రిక్రూట్మెంట్ చేయమని బస్సు భవన్ నుండి రాష్ట్రంలోని అన్ని రీజియన్లకు సర్కులర్ జారీ చేయడం జరిగింది. దానిలో భాగంగా వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయానికి ఒక సర్క్యులర్ వచ్చింది. ఇదే అధనుగా దళారులు చెలరేగితున్నారు.

## పౌరసరఫరాల శాఖలో కంప్యూటర్ ఆపరేటర్

# ఇష్టారాజ్యం..!



2 లో..

రేషన్‌కార్డు అప్రోవల్‌కు ఓ రేటు

బిల్లుల చెల్లింపుకు సైతం చేతివాటం

భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌరసరఫరాల శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ ఇష్టారాజ్యం నడుస్తున్నది. రేషన్‌కార్డులకు అప్రోవల్ చేయాలంటే కార్డుకు రూ. 2 వేల చొప్పున వసూలు చేయటం, ఐకేపీ వంటి సంఘాలకు రెన్యూవల్ చేయాలన్న ఎంతో కొంత ముట్టచెబితే కాని పని కాని పరిస్థితి నెలకొంది. అంతే కాకుండా రేషన్ డీలర్లకు సంబంధించిన కమీషన్ వేసే క్రమంలో వారి అకౌంట్ నెంబర్‌లను తప్పుగా మార్చి కమీషన్ రావటం లేదని కార్యాలయంకు వెళితే తప్పు పడింది మార్చాలంటే డబ్బులు చెల్లిస్తే తప్ప సరిచేసే పరిస్థితి.

# గిరిజన గూడెలలో విద్యా పటిష్టతపై చిన్న చూపేందుకు...?

*ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి*

*ఉపాధ్యాయులను నియమించాలని పిఓకు వినతిపత్రం*

*పని చేయుటకు రానంటున్నా ఉపాధ్యాయలుపై చర్యలు శూన్యం..*

*విద్యా వ్యవస్థ బలోపేతంపై రాజకీయ పార్టీల మోనమేందుకు..?*




ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

ఏజెన్సీ ప్రాంతాలలో రోజురోజుకీ కుంటుపడుతున్న విద్యా వ్యవస్థ బలోపేతంపై అధికారులు ప్రజాప్రతినిధులు నిరక్ష ్యంగా ఉంటున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆగ్రహం చెందారు. మన్యంలో విద్యావ్యవస్థ అస్థిరతకు గురవుతున్న రాజకీయ పార్టీల నేతల మోనం ఎందుకని ప్రశ్నించారు.నేటి బాలలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ఏజెన్సీ ప్రాంత అలవెన్స్లు పొందుతూ,స్వార్థపూరిత ఆలోచనలతో పట్టణ ప్రాంతాల లగ్జరీ సౌకర్యాలను ఆశిస్తూ.. మారుమూల ప్రాంతాలలో పసిబిడ్డలకి ఓనమాలు దిద్దించడంలో కొండంత నిరక్ష్యంగానే వ్యవహరిస్తున్నారనేది బహిరంగ రహస్యమే.ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య అడవి కాసిన వెన్నెలే... వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఎకోపాధ్యాయ పాఠశాలలే అధికంగా ఉన్నాయని ఆయన అన్నారు. రెండు మండలాల్లో ఉపాధ్యాయులను నియమించాలి అని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్రామిశ్రా కి గ్రీవెన్స్ లో సోమవారం మెమోరాండం అందించారు. చిరుతపల్లి 2 ఆశ్రమ పాఠశాలలో పలు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పి ఓ కు వివరించారు. జిపి ఎస్ చిరుతపల్లి లో 54 మంది విద్యార్థులు ఉంటే ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నటుగా ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకెళ్లినారు. బోదాపురం జిపి ఎస్ పాఠశాలలో 55 మంది విద్యార్థులకు ఒక్కరే ఉన్నారని తెలిపారు. కలిపాక, ముత్తారం పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులు లేరని అన్నారు. వాజేడు మండలం లోని పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల, జంగాలపల్లి, కాసారం పాఠశాలల్లో ఏకోపాధ్యాయులతో పాఠశాలలను నడుపుతున్నట్లు ప్రాజెక్ట్ అధికారికి దృష్టికి తీసుకెళ్లినారు. వాజేడు, వెంకటాపురం మండలాలకు ఉపాధ్యాయులు రావడానికి సుముఖంగా లేరని అధికారులు చెప్తున్నట్లు ఆయన తెలిపారు.వారి తీరు మారనంత వరకు మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య అడవి కాసిన వెన్నెలే అని కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.వాజేడు వెంకటాపురం మండలాలకు ములుగు ప్రాంతం నుండీ ఉపాధ్యాయులు రాకపోతె ఏజెన్సీలో విద్యా వ్యవస్థ బాగుపడేదెప్పుడని అన్నారు. ఈ రెండు మండలాలను ములుగు జిల్లాలో కలపడం వల్లనే ప్రజలకు శాపంగా మారినట్టు ఈ తీవ్ర పరిణామాలు చూస్తే అర్థం అవుతోందని ఆయన అన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో పని చేయడానికి ఆసక్తి చూపకపోవడంలో కారణం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు.తమ బిడ్డల భవిష్యత్తు కోసం గిరిజన, పేద బిడ్డల బంగారు భవిష్యత్తును తమ స్వార్థానికి బలి చేస్తున్నట్టు మండిపడ్డారు.ఏజెన్సీ విద్యను బాగు చేయడంలో ఐటీడీఏ పిఓ ఉదాశీనత గా వ్యవహరించడం దురదృష్టం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కావాలి కానీ, ప్రభుత్వం ఎక్కడ పని చేయమంటే అక్కడ ఎందుకు పని చేయడం లేదని అన్నారు. మారు మూల ప్రాంతాల్లోకి వెళ్లి విద్యా బోధన చేయలేమని ఉపాధ్యాయులు మొండికేయడం ముమ్మాటికి ప్రభుత్వ అధికారుల వైఫల్యమే అన్నారు.గిరిజన ప్రాంతాల్లో పని చేయడానికి ఇతర వర్గాల ఉపాధ్యాయులు ఆసక్తి చూపరని భావించే నాటి ప్రభుత్వాలు జిఓ 3 ని తీసుకొచ్చి స్థానిక గిరిజనుల చేత భర్తీ చేసినట్టు ఆయన గుర్తు చేశారు.317 జిఓ తో ఏజెన్సీలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని అన్నారు.ఏజెన్సీలో అంపశయ్యపై ఉన్న విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి త్వరలోనే ప్రజలను మమేకం చేసి ఉద్యమిస్తానని తెలియజేసారు.ఏఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, వాసం నారాయణ, గడ్డం సుమ తో కలిపి ఆదివాసి నవనిర్మానసేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహ మూర్తి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణికి వినతి పత్రం అందజేశారు.

## 2లక్షలకు ఆర్టిసిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

**ఆర్టిసి సైకిల్ స్టాండ్ అడ్డాగా బేరసారాలు..**

**200 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల...**

**నిరుద్యోగులను మోసం చేస్తున్న దళారీలు**

**ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటన..**

**మేము ఎవరిని ఏజెంట్లుగా నియమించలేదు : ఆర్ ఏం..**

**హన్మకొండ బ్యూరో, జూన్ 30 ప్రభాత వార్త :** ఆర్టీసీలో కండక్టర్లు, డ్రైవర్లు పోస్టులు ఔట్ సోర్సింగ్ విధానం పై తీసుకోవాలని యాజమాన్యం నిర్ణయించి ఔట్ సోర్సింగ్ ఏజెంట్ల ద్వారా రిక్రూట్మెంట్ చేయమని బస్సు భవన్ నుండి రాష్ట్రంలోని అన్ని రీజియన్లకు సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. దానిలో భాగంగా వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయానికి ఒక సర్క్యులర్ వచ్చింది. ఇదే అధనుగా దళారులు చెలరేగితున్నారు. ఒక్కో ఉద్యోగానికి 2లక్షలు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టిసి ప్రాంగానంలోనీ సైకిల్ స్టాండ్ కేంద్రంగా బేరం నడిపిస్తున్నారు. ఏకంగా సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారు. నేటి వరకు ఏ ఒక్క ఏజెంట్ కి రిక్రూట్మెంట్ పర్మిషన్ ఇవ్వలేదని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్త కు తెలియజేశారు. ఏజెంట్లు నిరుద్యోగురించి భారీ మొత్తంలో ముడుపులు డిమాండ్ చేస్తున్నారని డిజిల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా నిరుద్యోగులు ఎవరు జారీ చేయలేదని, నిరుద్యోగుల నుంచి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే అటువంటి వారిని గుర్తించి తమ దృష్టికి తీసుకొని వస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభాతవార్తకు తెలియజేశారు. కానీ ఇప్పటికే బస్టాండ్లో అవుట్ గోయింగ్ పక్కన ఉన్న సైకిల్ స్టాండ్లో ఏజెంట్ ఉద్యోగ నియమ్నాక కొరకు అప్లికేషన్లు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అతనితో పాటు మరికొంత మందిహనుమకొండ బస్టాండ్ లో కాంట్రాక్ట్ ఏజెంట్లు ద్వారా ఉద్యోగం ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి లక్షన్నర నుండి రెండు లక్షలు డిమాండ్ చేయడమే కాకుండా మీ ఉద్యోగాలు




పర్మనెంట్ అవుతాయంటూ కొంతమందికి బ్రోకర్లు నమ్మబలు తున్నారు. వీరితోపాటు మరికొంతమంది ఏజెంట్లు కూడా నిరుద్యోగుల నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీ మొత్తంలో ముడుపులకు తీసుకునేటందుకు సిద్ధమవుతున్నారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేకమంది నిరుద్యోగులు ఈ ఏజెంట్లకు బయోడేటా అప్లికేషన్ ఫామ్స్ సబ్మిట్ చేస్తున్నారు. బయోడేటా అప్లికేషన్ ఫామ్ తో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఎస్ఎస్సి మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్తో పాటు పెద్ద మొత్తంలో ముడుపులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏజెంట్ల వల్ల ఆర్టీసీ కి ప్రజల్లో ఉన్న మంచి పేరు పోయి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది, ఈ ఔట్సోర్సింగ్ విధానం వల్ల అటు ప్రభుత్వానికి, ఇటు ఆర్టీసీ యాజమాన్యానికి చెడ్డపేరు వచ్చే అవకాశం లేకపోలేదు. తక్షణమే పై అధికారులు స్పందించి నిరుద్యోగులను మోసం చేస్తున్న దళాలను పట్టుకొని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, నిరుద్యోగులుపై అధికారులను కోరుతున్నా రు. అప్లికేషన్స్ తీసుకుంటూ ఆర్టీసీకి ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ఈ దోపిడీకి పాల్పడు తు న్నట్లు తెలుస్తుంది. నిరుద్యోగుల నుంచి అప్లికేషన్స్ తీసుకుంటూ అధిక మొత్తంలో డబ్బులు దండుకు నేందుకు సిద్ధమైన ఆర్టీసీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న దళాలను అధికారులు గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు తెలియజేస్తున్నారు.

## పౌరసరఫరాల శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ ఇష్టారాజ్యం..!

**రేషన్‌కార్డు అప్రోవల్‌కు ఓ రేటు**

**బిల్లుల చెల్లింపుకు సైతం చేతివాటం**

భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌరసరఫరాల శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ ఇష్టారాజ్యం నడుస్తున్నది. రేషన్‌కార్డులకు ఆప్రోవల్ చేయాలంటే కార్డుకు రూ. 2 వేల చొప్పున వసూలు చేయటం, ఐకేపీ వంటి సంఘాలకు రెన్యూవల్ చేయాలన్న ఎంతో కొంత ముట్టచెబితే కాని పని కాని పరిస్థితి నెలకొంది. అంతే కాకుండా రేషన్ డీలర్లకు సంబందించిన కమీషన్ వేసే క్రమంలో వారి అకౌంట్ నెంబర్‌లను తప్పుగా మార్చి కమీషన్ రావటం లేదని కార్యాలయంకు వెళితే తప్పు పడింది మార్చాలంటే డబ్బులు చెల్లిస్తే తప్ప సరిచేసే పరిస్థితి. ఇలా ఒకటి కాదు అనేకంగా సామాన్య ప్రజలతో పాటు రేషన్ డీలర్లు ఇతరులను ముక్కు పిండి డబ్బు వసూలు చేయటం ఆ కంప్యూటర్ ఆపరేటర్‌కు అలవాటుగా మారింది. ఈ విషయం సంబందిత శాఖ అధికారికి తెలిసినా పట్టించుకోవటం లేదంటే ఈ వ్యవహారంలో ఆ అధికారి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పలుమార్లు కంప్యూటర్ ఆపరేటర్ చేస్తున్న తతంగంపై ఆ శాఖకు చెందిన అధికారులకు బాధితులు పిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి.

### ధరఖాస్తుల అప్రూవల్‌కు రెండు వేలు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్‌కార్డుల పంపిణి కార్యక్రమంకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సరఫరాల కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ తూట్లు పొడుస్తున్నా రు. రేషన్‌కార్డు కోసం ధరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు కంప్యూటర్ ఆపరేటర్ వైఖరి తలనొప్పిగా మారింది. జిల్లాలోని పలు మండలాలకు చెందిన నిరుపేదలు రేషన్‌కార్డు కోసం సంబందిత తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్లు చేసుకోగా అట్టి ధరఖాస్తులు రెవిన్యూ కార్యాలయంలో పరిశీలన చేసిన అనంతరం జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంకు పంపుతున్నారు. అక్కడ పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ మాత్రం ధరఖాస్తును అప్రూవల్ చేయాలంటే రెండు వేలను డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి మండలం నుండి కొంత మంది దళారులను తయారు చేసుకున్న కంప్యూటర్ ఆపరేటర్ ఈ తంతును యదేచ్ఛగా సాగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పైసలు ఇస్తే అప్రూవల్ చేయటం లేదంటే పెండింగ్‌లో పెడుతుండటంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### రేషన్ డీలర్ల వద్ద చేతివాటం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 277 మంది రేషన్ డీలర్లు ఉండగా ప్రతి నెల వారికి కమీషన్ సంబందిత శాఖ నుండి రావల్సి ఉంటుంది. కాని కంప్యూటర్ ఆపరేటర్ మాయాజాలంతో రేషన్ డీలర్లకు చెందిన అకౌంట్ నెంబర్‌లు, లేదా ఆధార్ కార్డు నెంబర్‌లు తప్పుగా మార్చటంతో వారికి నెలసరి కమీషన్ రావటం లేదు. దీంతో కార్యాలయంకు వెళ్లి కంప్యూటర్ ఆపరేటర్‌ను అడిగితే అకౌంట్ నెంబర్ లేదా ఆధార్ కార్డు నెంబర్ తప్పుగా ఉంది అని తిరిగి మార్చటం కోసం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయటం జరుగుతున్నది. దిక్కుతోచని రేషన్ డీలర్లు తప్పని పరిస్థితిలో ఆ కంప్యూటర్ ఆపరేటర్‌కు ఎంతో కొంత ముట్టచెబితే తప్ప వారి నెంబర్‌లను సరిచేయటం లేదనే విమర్శలు వస్తున్నాయి. అంతే కాకుండా కమీషన్ వేయటం కోసం ప్రతి నెల ఒక్కో మండలంకు చెందిన రేషన్ డీలర్ల నుండి రూ. 5 వేల చొప్పున వసూలు చేస్తున్నట్లు పలువురు డీలర్లు ఆరోపిస్తున్నారు. రేషన్ దుకాణాల తనిఖీ సమయంలో సైతం అధికారులు వస్తున్నారంటూ, రికార్డులు సరిగా లేవని ఏదో ఒక కారణం చెబుతూ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది. ఇలా అనేకమైన అక్రమాలకు పాల్పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్‌కు సంబందిత శాఖకు చెందిన అధికారి అండగా నిలవటం, వసూలు చేస్తున్న మొత్తంలో ఆయన కూడా వాటా పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వివరణ కోసం ప్రయత్నం చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో జిల్లా అధికారి రాములును వివరణ కోరగా కంప్యూటర్ ఆపరేటర్‌పై పిర్యాదులు వస్తున్నాయని, ఇప్పటికే మందలించటం జరిగిందని వివరణ ఇచ్చారు.

## ఈసిజి పై అవగాహన పెంచిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ..

**వరంగల్ బ్యూరో జూన్ 30 ప్రభాత వార్త** మెడికవర్ హాస్పిటల్ వరంగల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ఏ) మరియు తెలంగాణ ఏపిఐ (అసోసియేషన్ ఆఫ్ ఫిజిసియన్స్ ఆఫ్ ఇండియా)తో కలిసి పాపడం బ్లూ హోటల్‌లో నిర్వహించిన ఈసీజీ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో సుమారుగా 110 మంది డాక్టర్లు పాల్గొనగా, గుండె సంబంధిత పరీక్షలలో ఒక ముఖ్యమైన పరీక్ష అయిన ఈసిజి (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) గురించి వివరించారు. ముఖ్య అతిథులుగా మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. షఫీ పాలగిరి , డా. శ్రవణ్ కుమార్ , డా. వి. చంద్రశేఖర్, డా. భగీరత్, డా. మల్లికార్జున్, డా. రామకృష్ణ, మరియు డా.దినేష్ ప్రసంగించారు. వారు ఈసిజి పరీక్ష ప్రాముఖ్యత,దీని వినియోగం,మరియు గుండె జబ్బుల నిర్ధారణలో దీని పాత్రపై విశ్లేషణాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ సూపరిండెంట్ వినోద్ గారు,ఏజిఎమ్ హరినాథ్ గారు,మరియు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



# పార్టీ అభివృద్ధికి మహిళా కార్యకర్తలు ఎంతో అవసరం

**-జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ**

చెన్నారావుపేట, జూన్ 30, (ప్రభాతవార్త)

పార్టీ అభివృద్ధికి మహిళా కార్యకర్తలు, నాయకులు ఎంతో అవసరమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, అన్నారు. మండల కేంద్రం, చెన్నారావుపేటలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం నెరవేరుస్తున్న హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కార్యకర్తలు పనిచేయాలన్నారు.



**-మహిళా కమిటి సభ్యుల నియామకం....**

కాగా మహిళా కాంగ్రెస్ మండల కమిటి సభ్యులను నియమించి వారికి నియామక పత్రాలు అందించారు. మహిళా కాంగ్రెస్ బ్లాక్ కార్యదర్శిగా దోని కమలమ్మ, మండల ఉపాధ్యక్షురాలుగా ఊడ్గుల పద్మ, లావుడ్య శృంతి, ప్రధాన కార్యదర్శిగా భూక్య మమత, అనుముల సుకన్య, కార్యదర్శులుగా దారావత్ సునిత, నాగోతు కౌరి, సహాయ కార్యదర్శులుగా ఉప్పునూతల లలిత, ముదురు సుగుణ, భూక్య సుజాతలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మహబూబ్‌సింగ్‌రాథోడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తూటి పావని, రామారపు శిరీష, కోతి మమత, సునిత, రాధిక, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోరికలు కోరడం లేదు

**ఉద్యమకారుల కోసం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అమలు చేయాలి..**

**శాంతి దీక్ష చేపట్టిన మలిదశ ఉద్యమకారులు...**

మహాముత్తారం, జూన్ 30, (ప్రభాతవార్త)

మహాముత్తారం మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు శాంతి దీక్ష చేశారు. రాష్ట్ర అధ్యక్షులు సీమ సీనన్న పిలుపుమేరకు మండలకేంద్రాలలో శాంతి దీక్ష చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వము 6 గ్యారంటీల మేనిఫెస్టో లో పెట్టినటువంటి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము, డబుల్ బెడ్ రూమ్ ఉద్యమకారుల గుర్తింపు, 25 వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించి మేనిఫెస్టో పెట్టడం జరిగిందన్నారు. దీనితో ఉద్యమకారులమందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించామన్నారు. మేము ఇప్పుడేమీ గొంతెమ్మ కోరికలు కోరుటలేదని, ఇచ్చిన హామీలనే అమలు చేయగలరని కోరుకుంటు న్నామన్నారు. మండల ఉద్యమకారుల అధ్యక్షులు ఇంతియాజ్ బేగ్, ఉద్యమకారుల మండల ప్రధాన కార్యదర్శి లింగమళ్ల నడవలరావు, తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కలవచర్ల రాజు, మండల కోశాధికారి బానోతు రాజు నాయక్, కార్యవర్గ సభ్యులు తెలంగాణ శేఖర్ ఆటో, కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుల మహిళా నాయకురాలు లక్ష్మి ్మ, పాల్గొన్నారు.



## మోసాలతో కాలం గడుపుతున్న మంత్రి శ్రీధర్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే

**బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్**

కాటారం, జూన్ 30, (ప్రభాతవార్త)

మోసాలతో కాలం గడుపుతున్న మంత్రి శ్రీధర్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందేనని బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాటారం మండలంలో బిఆర్ ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరును తీవ్రంగా జోడు శ్రీనివాస్ ఖండించారు. నియోజకవర్గంలో సేవ అంటే మదన్న, మదన్న అంటే సేవ, అలాంటి నాయకుడిని ఎంత పడితే అంత స్థాయిని మరిచి మాట్లాడితే మేము కూడా మీనాయకుని పట్ల అలాగే వ్యవహరిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన మాట పై కట్టుబడని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. సొంత మండలం కాటారం, ధన్వాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తొంబర్ల వెంకటరమణ, మండల నాయకులు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ..హామీల అమలు కోసం ప్రశ్నించకుండా సమాజాన్ని, నియోజకవర్గ ప్రజలను మేనేజ్ చేస్తున్న, కార్యకర్తలు పదవులు కావాలని అడగకుండా ఎంతలో ఉండాలో అంతలోనే ఉంచుతూ, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా తమరు ఇచ్చిన హామీలు ఎప్పుడూ నెరవేరుస్తారని ప్రజలు అడగకుండా సమాజానంతటిని మభ్యపెడుతూ,



హామీలను ఎగ్గొడుతూ ప్రజలను మోసం చేయడంలో సఫలీకృతుడైండన్నారు. కాబట్టి ఆయనకు తప్పకుండా ఆస్కార్ అవార్డు ఇయ్యాల్సిందే అని దుయ్యబట్టారు. నాయకులు మానెం రాజబాబు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఇసుక లారీలు బంద్ చేస్తాం అని ప్రగల్బాలు పలికి నేడు యదేచ్ఛగా 24 గంటలు ఇసుక దోపిడిని చేస్తూ కోట్లు గడిస్తున్నారన్నారని అంటూ విమర్శించారు. గెలిచిన సంవత్సరంలోపే చిన్న కాళేశ్వరం పూర్తిచేసి చెరువులకు పొలాలకు నీళ్ల అందిస్తానని చెప్పి ఇచ్చిన హామీని తుంగలో తొక్కినాడని ఎద్దేవా చేశారు. నాయకులు చకినాల ప్రశాంత్ మాట్లాడుతూ.. నాయకుని వద్ద మెప్పుకోసం రేపు ఇచ్చే పదవుల కోసం విలువలు కోల్పోయే విధంగా మాట్లాడకండి అని, అంబటి పెళ్లిలో ప్రమాదవశాత్తు చనిపోయిన దళిత యువకుల కుటుంబాలకు ఏ విధమైన న్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే నటిస్తూ కాలం గడుపుతున్నాడు కాబట్టి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందేనని అన్నారు. నాయకులు అజ్మీర దేవ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తండ్రి కొడుకులు కలిసి 40 సంవత్సరాల నుంచి ఏలిన అభివృద్ధి ఏది అని ఎద్దేవా చేశారు. కనీసం కాటారం మండలానికి బస్టాండ్ కూడా ఏర్పాటు చేయలేకపోయారన్నారు. తండ్రి కొడుకుల పాలనలో అలాంటి వ్యక్తుల కింద పని చేసే కాంగ్రెస్ నాయకులు మా నాయకుడిని విమర్శించడమా సిగ్గు సిగ్గు అంటూ మా నాయకుడు చేసిన పనుల గురించి మరొకసారి విమర్శిస్తే బాగుండదని అన్నారు. ప్రభుత్వం ద్వారా చేసే పనులే కాకుండా తన సొంతగా ఎన్నో సేవలు చేశారని, 250 మంది ఆడబిడ్డలకు తన సొంత ఖర్చుతో అంగరంగ వైభవంగా పెళ్లిళ్లు చేశాదని, అలాగే కరోనా టైంలో కూడా చనిపోయిన శవాలను దగ్గర ఉండి దహనం చేయించారని, కాళ్లు లేని వారికి కాళ్లు నడవలేని వారికి సైకిళ్ళు స్కూటర్లు ఇప్పించాదని, మా నాయకునికి మీ నాయకునికి అసలు పోలికే ఉండదని అన్నారు. మరొకసారి మా నాయకుడిని విమర్శించేముందు ఆలోచించి మాట్లాడండి అని హితవుపలికారు. సమావేశంలో మండల లక్ష్మారెడ్డి, కొండగోర్ల వెంకట స్వామి, గంట శ్రావణ్, గాలి సడవలి, కొండపర్తి రమేష్, లక్క న్న, మాదాసు మొండి, కాటారపు రాజమౌళి, జాగిరి ఓదేలు, వంగల రాజేంద్రచారి, బోడ తిరుపతి, రజాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న వ్యక్తిపై గ్రీవెన్‌సెల్‌లో ఫిర్యాదు

నర్సంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)



పట్టణంలోని ద్వారకపేటలో గల ప్రభుత్వ భూమిలో మోతె పెద్ద సంపత్‌రెడ్డి ఆక్రమించుకున్నాడని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్ సెల్‌లో కలెక్టర్ సత్యశారద దేవికి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మోతె పెద్ద సంపత్‌రెడ్డి గతంలో ప్రభుత్వ భూమి నాలా కబ్జా చేశామని దీనికి సంబంధించి స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు హద్దులు పాతారన్నారు. మరల పెద్ద సంపత్‌రెడ్డి హద్దురాళ్లను తొలగించి భూమి ఆక్రమణ చేశాడని అనతిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని రక్షించాలని ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన కలెక్టర్ స్థానిక ఆర్డీవో ఉమారాణిని సర్వే చేసి ప్రభుత్వ భూమికి హద్దులు పాతాలని ఆదేశించినట్లు తెలిపారు.

## జీవో 49ను రద్దు చేయాలి

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం**

**(టీఏజీఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్**

మహాముత్తారం, జూన్ 30, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మే 30న అందేరి రిజర్వ్ ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కొమురం భీం జిల్లాలోని కాగజ్ నగర్ ఆసిఫాబాద్ పరిధిలో 334 గ్రామాలను పేర్కొంటూ తీసుకొచ్చిన " జి.ఓ నెం.49 కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్" ప్రాజెక్ట్ ను రద్దు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు.మహాముత్తారం మండల కేంద్రంలో ఎంఆర్ఓ కార్యాలయం సమీపంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.అనంతరం పోలం రాజేందర్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతం భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉందన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో గ్రామ సభ, పెసా లాంటి గిరిజన చట్టాలను అమలు పర్చకుండా ఈ గ్రామాల్లో ఎలాంటి సభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయలు తీసుకోకుండా జీవో తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటన్నారు. పులుల సంరక్షణ, అడవుల సంరక్షణ పేరుతో అడవిని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఆదివాసీలను అడవులకు దూరం చేస్తే ఊరుకునేది లేదన్నారు.ఇప్పటికే రిజర్వ్ ఫారెస్ట్ చేపడుతున్న సందర్భంగా ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, త్రీ ఫేజ్ కరెంట్, ఇతర సదుపాయాలు అన్ని ఫారెస్ట్ అధికారులు ఆపేసారన్నారు. ఈ జి.ఓ.నెం. 49 ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఉన్నందున ఈ జి.ఓ. 49ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఆదివాసీ గ్రామాల్లో ప్రభుత్వ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరాలు ప్రబల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుంటి మల్లయ్య, బోధ రాజబాబు, మద్ద మనోజ్, నరసక్క, మద్ద సమ్మయ్య, రెడ్డి సంపత్, రెడ్డి మోనిక తదితరులు ఉన్నారు.






# మతి స్థిమితం కోల్పోయిన మాజీ జడ్పీటీసీ పుట్ట మధు..!

**అభివృద్ధి చూసి ఓర్వలేకనే అక్కసుతో ఆరోపణలు చేస్తున్న పుట్ట**

**మంథని అభివృద్ధిలో పుట్ట మధు పాత్ర గుండు సున్నా...!**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు**

*కాళేశ్వరం, జూన్ 30, ప్రభాతవార్త*

మాజీ జడ్పీటీసీ సభ్యులు పుట్ట అపరిచితుడి అవతారం ఎత్తుకుంటున్నడని, మతిస్థిమితం కోల్పోయి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మహదేవపూర్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు అన్నారు. మంథనిలో నన్ను ఎవరు దేకుతలేరని లక్షలు ఖర్చుపెట్టి హైద్రాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తే కనీసం స్పందన కరువైందన్నారు. అర్థం లేని ఆరోపణలు, మీడియాలో కనపడాలని తాపత్రయం తప్ప మాజీ జడ్పీటీసీకి ఎలాంటి ఆలోచన లేదని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు ఐన కొద్ది నెలలలోనే కోట్ల నిధులు తెచ్చి



మంథని నియోజకవర్గన్నీ అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ రెండు పర్యాయాలు సిద్దిపేట వ్యక్తికి, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవిని అమ్ముకొని మంథని బిఆర్ ఎస్ కార్యకర్తలను, నాయకులను విస్మరించిన చరిత్ర మాజీ జడ్పీటీసీ పుట్ట మధుదన్నారు. నామినేటెడ్ పదవుల గూర్చి మాట్లాడే ముందు బిఆర్ ఎస్ నాయకులు పుట్ట మధును ఎందుకు కాళేశ్వరం దేవస్థానం పదవి మంథనికి చెందిన బిఆర్ ఎస్ నాయకులకు ఎందుకు ఇవ్వలేదో పుట్ట మధు ను నిలదీయాలన్నారు. మంథని నియోజకవర్గన్నీ సరస్వతి నిలయంగా మార్చిన చరిత్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుదని అన్నారు. మంథనిలో శ్రీధర్ బాబు ఆనాడు మంత్రిగా ఉండి తన హయంలో మంథనికి తీసుకువచ్చిన జేఎన్ టి యూ , ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంటర్, మెడల్ స్కూల్ లు, కస్తూర్బా స్కూల్ లు మంథని అంటే సరస్వతి నిలయం అని అన్నారు. మాజీ జడ్పీటీసీ పుట్ట హయంలో దళిత హత్యలు, అడ్వకేట్ హత్యలు, ఇసుక దందాలు, ప్రాజెక్టు పై కమీషన్లు ఇది నీ హయంలో జరిగిన తంతు అని ఆరోపించారు. ఉనికి కోసం ఆరాటం, కమిషన్ల కోసం పోరాటం తప్ప మంథని అభివృద్ధిలో పుట్ట మధు పాత్ర గుండు సున్నా అని విమర్శించారు. మంథని ప్రజలు నిన్ను నమ్మరు, గంజి+తాగిన అంబలి తాగిన, మట్టిలో పుట్టిన అని దొంగ మాటలు ఒక్కసారి నమ్మారు, ప్రస్తుతం ఆ మాయమాటలు నమ్మే పరిస్థితిలో మంథని ప్రజలు లేరని మళ్ళీ నిన్ను నమ్మరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో కమీషన్లు తీసుకొని మంథని నియోజకవర్గ వనరులు కల్వకుంట్ల కుటుంబానికి దోచిపెట్టి ఇక్కడ ప్రజల నోట్లో మట్టి కొట్టి ఆ మట్టితో నీ రాజగృహం పునాదులు నిర్మించుకున్న చరిత్ర మాజీ జడ్పీటీసీ పుట్ట మధుదన్నారు. మంథని ప్రజలకు నీతో ఎలాంటి ఉపయోగం లేదని, ఇకపై శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ అధ్యక్షుడు లేతకరి రాజబాబు అన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కొండగొర్ల సంతోష్ పాల్గొన్నారు.

## వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్తున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం

*మహదేవపూర్, జూన్ 30, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండల కేంద్రం లోని యస్.సి. కాలనీ ప్రాథమిక పాఠశాల యందు ఉపాధ్యాయులు రోజుకొక కొత్త ప్రయోగాలతో ముందుకు వెళ్తున్నారు. ఇదే క్రమంలో మండలంలోనున్న ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా పాఠశాలను నిర్వహించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న తిరుపతి ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులలో క్రమశిక్షణ మరియు సమానత్వ భావం కలిగించుటకు ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో విద్యార్థిని విద్యార్థులకు నూతన ఏకరూప దుస్తుల(యూనిఫామ్స్) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయులు బండం రాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలోనున్న ఈ పాఠశాలలో ప్రతి సంవత్సరం నూతన ఒరవడితో విద్యార్థులను క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందించడంలో ప్రాథమిక పాఠశాల ముందుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేసే సేవలను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లలు ప్రైవేట్ విద్యా సంస్థలతో పోటీగా చదవడంతో పాటు వివిధ కళల్లో రాణిస్తున్నందున ఆనందం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. తదనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏకరూప దుస్తులను విద్యార్థులకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్కటి శరత్ మహారాజ్ , పసుల శంకర్ నేత, సునీత రాజకుమార్, రామచంద్ర మూర్తి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ని అవమానించిన గుడ్ మార్నింగ్ స్కూల్ చైర్మన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి...!

**బిఎస్పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్**

*మహదేవపూర్, జూన్ 30, ప్రభాతవార్త*



శనివారం రోజున బొడ్డు శివకుమార్ పిల్లల చదువుల నిమిత్తం మాట్లాడడానికి గుడ్ మార్నింగ్ స్కూల్ కి వెళ్లిన సందర్భంలో స్కూల్లో అంబేద్కర్ మరియు మహనీయుల ఫోటోలు ఎందుకు పెట్టలేదు అని గౌరవప్రదంగా అడిగితే ఆయన ఫోటో ఎందుకు పెట్టాలి ఆయనెవరు అడగడానికి నువ్వెవరు ఆయన సొంత డబ్బులతో నేనేమి స్కూలు నడపడం లేదు పెట్టాల్సిన అవసరం నాకు లేదు, నా సొంత డబ్బులతో నా స్కూలు నడిపించుకుంటున్నాను మీరు ఆయన ఫోటోని అడిగారు కాబట్టి మీ పిల్లల్ని ప్రభుత్వ స్కూల్లో చదివిపించుకోండి, మా స్కూల్లో క్వాలిటీ టీచర్లు ఉన్నారంటూ రాజ్యాంగం మాకు ఏ హక్కులు ఇవ్వలేదు అంటూ దాంతో మాకు అవసరం లేదంటూ దబాయిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను పొందుతూ విద్యాహక్కులో పొందుపరిచినటువంటి హక్కులను అనుభవిస్తూనే అంబేద్కర్ ని భారత రాజ్యాంగాన్ని మహనీయుల్ని అవమానిస్తూ కించపరుస్తూ అప్పటికప్పుడే సంవత్సరం కాలంగా చదువుతున్న పిల్లల్ని కూడా అకారణంగా బయటికి పంపించేసినటువంటి గుడ్ మార్నింగ్ స్కూల్ యాజమాన్యం చైర్మన్ ఎం ఎం శశి పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బి.ఎస్.పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ

*కాటారం, జూన్ 30, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఎమ్మార్సీ లో ప్రభుత్వ పాఠశాలలకు మండల విద్యాధికారిణి ఆదేశాల మేరకు పాఠ్యపుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, రమేష్, భగవాన్ రెడ్డి, సంపత్, ప్రభాకర్, సబితా, కృష్ణవేణి, శారద, సిఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## పాద యాత్రతో గోదావరి ప్రదక్షణ

**నాసిక్ లో పూర్తవుతుందని సాధువు వెల్లడి**

*కాళేశ్వరం, జూన్ 30, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి ఆలయానికి గుజరాత్ నుండి సాదువు పాదయాత్రగా సోమవారం కాళేశ్వరం చేరుకున్నారు. గుజరాత్ రాష్ట్రం కేషిరాన్ పూర్ గ్రామానికి చెందిన సాదువు గుజరాత్ లోని శ్రీరామ్ బల్బ కుటీర్ నర్మదేశ్వర్ మహాదేవ్ ఆశ్రమం నుండి బయలుతేరినట్టు వారు తెలిపారు. తను తలపెట్టిన గోదావరి ప్రదక్షణ పాదయాత్ర మహారాష్ట్రలోని గోదావరి పురుడు పోసుకున్న నాసిక్ లో ఈ యాత్ర పూర్తవుతుందని సాధువు వెల్లడించారు. వారికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ, నిట్టూరి నగేష్ పండ్లు అల్పాహారం అందజేశారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



*మల్హర్ రావు, జూన్ 30, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుత దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్నా తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చకుండా జాప్యం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల కాలం పాటు తమ వృత్తులను, వ్యాపారులను పక్కన పెట్టి నేడు ఆర్థికంగా శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ నియమించి ఝార్ఖండ్ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు పెన్షన్లు బస్సు, ట్రైన్, హెల్త్ కార్డులు తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శాంతియుత దిక్షా శిబిరానికి బిజెపి మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, ప్రదాన కార్యదర్శి బండారి శంకరయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, బడితెల వెంకటస్వామి, కోంఢ్ర సారయ్య, చొప్పరి రాజు, ముద్రవేణి కిష్టయ్య, గడ్డం సమ్మక్క, బండారి యశోద, జునగరి పద్మ,అక్కల రాజేశ్వరి, మద్దెల విజయ, మీనుగు నాగేష్, తోకల గట్టయ్య, ఆకుల సదానందం, రేకుంట్ల గోవర్ధన్. చల్ల మొండి తదితరులు పాల్గొన్నారు.




## కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పై కేంద్రంపై ఒత్తిడి తెద్దాం

*జూన్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హైదరాబాద్ లోని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసంలో మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సోమవారం రోజున ఆయన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు.. నిర్మాణ పనుల్లో వేగం పెరిగేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేచ్చేలా పార్టీ పరంగా పోరాడాలని సూచించారు. ఉమ్మడి ఓరుగల్లు ప్రజల 40 ఏళ్ల కలను సహకారం చేసేందుకు కృషి చేద్దామని అన్నారు. స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేద్దామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాల్సిన విభజన చట్ట హామీల సాధనకై కలిసి ఉద్యమిద్దామని కోరారు. కేంద్రీయ విద్యాసంస్థలు ఉమ్మడి



వరంగల్ జిల్లాలో నెలకొల్పేలా బీజేపీ ప్రభుత్వంపై పోరాడుదాం అని సూచించారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం విషయమై కేంద్రం వేగంగా చర్యలు చేపట్టేలా ఒత్తిడి తెద్దామని.. ఇందుకోసం అవసరమైన కార్యాచరణకు సైతం సిద్ధమవుదామని చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కాజీపేట మండలం కడిపికొండ గ్రామ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎంపీ లాండ్స్ నిధులు కేటాయించాలని కోరారు.

## టీజిఎస్ ఆర్ టి సి లో కాంట్రాక్టర్ ద్వారా డ్రైవర్, కండక్టర్ ల నియామకాలు నిలిపి వేయాలి

*ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

టీజీఎస్ ఆర్ టి సి లో గత 10 సంవత్సరాలు లో ఏర్పడ్డ డ్రైవర్, కండక్టర్ తదితర పోస్టు లను భర్తీ చేయకుండా, ఇప్పుడు అవసరం ఉందనే పేరుతో థర్డ్ పార్టీ కాంట్రాక్టు సంస్థ ల నుండి డ్రైవర్, కండక్టర్ లను కాంట్రాక్టు పద్ధతి పై నియమించడం తక్షణమే విరమించి రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని స్టాఫ్ !! వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ టిజిఎస్ ఆర్ టి సి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నది. ఆమేరకు టిజిఎస్ ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ వి సజ్జనార్ కి 2025 జూన్ 22 వ తేదిన వినతిపత్రం ఇచ్చామని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు తెలియజేశారు. ఆర్టీసీ లో అమలులో ఉన్న చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, బ్రేడ్ విన్నర్ స్కీంలో రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలిసిన ఉద్యోగాలను 3 సంవత్సరాలు కన్సలిడేటెడ్ పద్ధతిలో నియామకాలు జరపడం దుర్మార్గమని వారినందరిని వెంటనే రెగ్యులర్ చేయడం తో పాటు ఇక ముందు రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని ఆ విజ్ఞాపన పత్రం లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోరింది. అలాగే ఆఫీసర్ లకు 81624 సంవత్సరాలకు ఇచ్చే అడ్వాన్స్మెంట్ స్కీం ( ప్రమోషన్ రాకపోతే పై పోస్టు జీతం చెల్లించడం) ను కాస్తా "ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కీం" ( ఏ ఏ ఎస్ ) ను, అంటే (6121824 ) ఒక పోస్టు లో 6 సంవత్సరాలు పని చేసి ప్రమోషన్ రాకపోతే, ప్రమోషన్ పోస్టు లోని జీతం స్కేల్ లో ఫిక్స్ చేసి ఇచ్చే పద్ధతిని (ఇదే విధంగా 12,18,24 సంవత్సరాలు పూర్తి అయినప్పుడు కూడా అమలు అయేలా ) కొత్తగా ఆర్టీసీలో అధికారులకు మాత్రమే అమలు లోకి తీసుకొని వచ్చారుపై అంశాలు పై ఆర్టీసీ యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తుందని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆశిస్తున్నది అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు తెలియజేశారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణతో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి

*ప్రభాతవార్త సుబేదారి:*



స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ విజయవంతంగా ఏడాది ని పూర్తి చేసుకోవడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటై విజయవంతంగా సాగుతుండగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల సమక్షంలో గతేడాది జూన్ 29వ తేదీన ప్రారంభించారు. ప్రారంభోత్సవం నుండి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. నిర్వాహకులు నికితాంజలి బృందంతో కలెక్టర్ సంభాషించారు. క్యాంటీన్ నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఇదేవిధంగా మహిళలు విజయవంతంగా క్యాంటీన్ ను నిర్వహిస్తూ సమాజంలోని మరేంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, తదితరులతోపాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

*ప్రభాతవార్త సుబేదారి:*

ప్రజావాణిలో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజలు అందించిన వినతులను వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి చర్యలు చేపట్టడంపై కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 176 వినతులను అందజేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలన్నారు. వచ్చిన పలు వినతులపై తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లాలోని పలువురు తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ ఎస్సై బి కృష్ణమూర్తి సేవలు మరువలేని.

**.. పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన... సిఐ దుర్గాభవాని**



*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ ప్రొబిషన్ ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా విధులు నిర్వహిస్తు సోమవారం రోజు పదవీ విరమణ పొందిన ఎస్సై బి.కృష్ణమూర్తి కి సీఐ దుర్గా భవాని శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలు వెలకట్టలేనివి నాలుగు దశాబ్దాల పాటు నిజాయితీగా క్రమశిక్షణతో విధులు నిర్వహించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, చందుతో పాటు హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ స్టేషన్స్ సిబ్బంది పాల్గొని కృష్ణమూర్తికి అభినందన తెలియజేశారు

## పరపతి సంఘాలతో ఆర్థిక పురోగతి.

*ప్రభాతవార్త సుబేదారి,:*

నేటి రోజుల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి పరపతి సంఘాల ఎంతో మేలు చేస్తాయని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం చీఫ్ అడ్వైజర్ కొండ నరేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం హనుమకొండలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ పరపతి సంఘాలు సభ్యుల వ్యక్తిగత నమ్మకంతో ఎటువంటి గ్యారెంటీ లేకుండా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. . అనంతరం సంఘాల ఆదాయ వ్యయ వివరాలను వెల్లడించారు. సంఘాల ఫౌండర్ బత్తిని రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో 15 సంవత్సరాల క్రితం ఈ సంఘాలు ప్రారంభించామని తెలిపారు. దాదాపు రెండున్నర కోట్లతో సంఘాల కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల మధుసూదన్, కంకటి సాగర్, బూడిద ప్రభాకర్, కోల ప్రతాప్, మోడం రఘు, నాయుడు సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సెలూన్ రేట్లు పెంచండి

*జూన్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: సోమవారం కృషి నాయి బ్రాహ్మణ సేవా సంఘం చౌరస్తా కమిటీ సమావేశము జరిగింది. అనంతరం నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.. నేటి పరిస్థితులను అనుసరించి సెలూన్ షాపు రేట్లు పెంచడం జరుగుతుంది అని కృషి నాయి బ్రాహ్మణ సేవా సంఘం తెలియజేసింది. కావున కస్టమర్ లు అందరూ మాకు సహకరించగలరని కోరడం జరిగింది అని అన్నారు. శుక్రవారం 04 06 2025 నాడు హనుమకొండ పట్టణ చౌరస్తాలో షాపులన్నీ బందు చేయబడుతాయి అని అన్నారు. కావున అందరూ సహకరించగలరు అని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులుసింగారపు శ్యామ్, జంపాల వేణుగోపాల్, శ్రీరాముల సుదర్శన్, తక్కెలపల్లి గంగాధర్, మొగిలిచర్ల ప్రసాద్, ఏనగందుల సతీష్, నిడిగొండ రమేష్ , మురహరి రాకేష్ ,ముత్యాల వీరేంద్రనాథ్ , జంపాల రాజయ్య , ఎలకంటి వెంకన్న, పుట్టపాక పవన్,ఏనగందుల రఘు తదితరులుసమావేశంలో పాల్గొన్నారు.

## పరిశోధనా కేంద్రంగా పింగిళి మహిళా కళాశాలకు గుర్తింపు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 30*



:కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీ జీ (అటానమస్) కళాశాలను పరిశోధనా కేంద్రంగా గుర్తించావ ఎని కే యు సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. చరిత్ర విభాగ పరిశోధన పర్యవేక్షకులుగా నియమితులైన విభాగ సహాయ ఆచార్యుడు డా. కొలిపాక శ్రీనివాస్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలాగే పింగిలి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. డి చంద్రమోళి మాట్లాడుతూ అత్యున్నత బోధనా ప్రమాణాలు మరియు పరిశోధనా ప్రమాణాలు నెలకొల్పిన పింగిలి కళాశాలకు పరిశోధనా కేంద్రంగా గుర్తింపు రావడం గర్వకారణమని అన్నారు. ఈ అభినందన సభలో డాక్టర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి పరిశోధన పర్యవేక్షకులుగా అవకాశం కల్పించిన తెలంగాణ కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేనకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ప్రతాప రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం , సోషల్ సైన్సెస్ డీన్, కళాశాల విద్య సంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ , ప్రొఫెసర్ బాల భాస్కర్ తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సుహాసిని, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. అరుణ, వివిధ విభాగాల అధిపతులు, భోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**భూ సమస్యలు 39,గృహ నిర్మాణ శాఖ 16,ఉపాధి కల్పనకు 03,పెన్షన్ 06,ఇతర శాఖలకు సంబంధించినవి 21.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్లు, సి. హెచ్. మహేందర్ జి,సంపత్ రావులు పాల్గొని ప్రజలనుండి ధరఖాస్తులు స్వీకరించారు.స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో 85 ధరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 39, గృహ నిర్మాణ శాఖకు 16, ఉపాధి కల్పనకు 03, పెన్షన్ 06, ఇతర శాఖలకు సంబంధించినవి 21 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యలను నిరక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో ధరఖాస్తుదారునికి వివరించే ప్రయత్నం చేయాలని, ప్రజావాణి ధరఖాస్తుల పరిష్కరించిన వివరాలు ధరఖాస్తుదారుడి చరవాణికి సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు,ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన పోలీస్ ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** పోలీస్ శాఖలో తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకుని సోమవారం పదవీ విరమణ చేసిన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ ఎం.రవీందర్, ఎన్.కనకయ్య, ఏఆర్ఎస్ఐ కె.సుబ్బరాయుడు, సీసీఎస్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఏ.రామకిష్టయ్య, పిసిఆర్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ చుక్కయ్య కు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపీఎస్ మాట్లాడుతూ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ ఎం.రవీందర్, ఎన్.కనకయ్య, ఏఆర్ఎస్ఐ కె.సుబ్బరాయుడు, సీసీఎస్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఏ.రామకిష్టయ్య, పిసిఆర్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ చుక్కయ్య లు పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి పదవీకాలం పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభా కాంక్షలు తెలియ జేశారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు.పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారన్నారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్,ములుగు డి.ఎస్.పి రవీందర్,ఎస్పి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ లు స్వామి, సంతోష్, తిరుపతి, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు,తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

**పంట రుణాలు వడ్డీ కట్టితే రెన్యువల్ చేయాలని**

**సన్నధాన్యం బోనస్ డబ్బులు చెల్లించాలని ధర్నా**

**రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో.**

**ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.**



ములుగు, జూన్ 30, ప్రభాతవార్త : ములుగు జిల్లాలోని ఆయా బ్యాంకులలో రైతులందరికీ పంట రుణాలు 2025 సంవత్సరం వడ్డీ కడితే రెన్యువల్ చేయాలని. సన్నధాన్యం బోనస్ డబ్బులు చెల్లించాలని. రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని. పానీ నకల్ ద్వారా తీసుకున్న రుణాలు అన్నిటిని మాఫీ చేయాలని. ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ఆయా ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఓట్లు దండుకొని. గద్దెనెక్కిన తర్వాత రైతులను మోసం చేస్తున్నారన్నారు. ములుగు జిల్లాలో రైతులందరికీ ఆయా ప్రభుత్వ బ్యాంకులు ప్రైవేటు బ్యాంకులు. 2025 సంవత్సరం వడ్డీ కడితే పంట రుణాలను రెన్యువల్ చేయాలని. 33 వేల ఆరు వందల డెబ్బై ఏడు క్వింటాల సుమారు సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. ఈ యాసాంగి ధాన్యం అమ్మి రెండు నెలలు పూర్తయిన నేటికి డబ్బులు రాకుండా రైతులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కనుక ఈ జిల్లాలో ఆయా రైతులకు 30 శాతం మందికి మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయన్నారు. కనుక పానీ నకల్ ద్వారా తీసుకున్న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని. కుటుంబంలో ఒకరికి రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పూర్తిగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో అటవీకులు పత్రాలు వచ్చిన రైతులందరికీ రైతు భరోసా కూడా వెంటనే చెల్లించాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం డిమాండ్ చేసినారు. పేర్కొన్న సమస్యలన్నిటిని పరిష్కరించనిచో రైతాంగమును సమీకరించి ఆయా బ్యాంకుల ముందు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బండి నరసయ్య, మామిడి నటరాజ్, బానోతు నారాయణ సింగ్, మంకిడి కృష్ణయ్య, వట్టం సమయ, కల్తి తిరుపతి, జూపాక జనార్దన్, వాసం రమేష్, భూక్యా వరం సింగ్, సారయ్య, పోతాయా సోను, సాంబు నాయక్, లక్ష్మి సుమారు 80 మంది పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ఉద్యోగ విరమణ కాదు.. ఆరోగ్యరీత్య విరమణ...

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి చిట్టిరెడ్డి.రవీందర్ రెడ్డి, ఏటూరు నాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి, వాజేడు డిప్యూటీ తహసీల్దార్ సత్య నారాయణలు పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా వీడ్కోలు సమావేశంను జిల్లా కలెక్టర్ ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం కలెక్టర్ స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని,పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.గతంలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ధి పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు.అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ



ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు,తహసీల్దార్లు,ఎంపిడిఓ లు, మండల అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ శ్రీకాంత్‌పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్, నర్సాపూర్, గుర్రంపేట, రాజేశ్వరరావుపల్లి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి 284 మందిని పరీక్షి ంచారు. 15 మంది జ్వర పీడితులను గుర్తించి వారికి మలేరియా డెంగ్యూ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నివాస ప్రాంతాలలో నీరు నిలవకుండా చూడాలని, నిల్వ ఉంటే అక్కడ దోమలు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. టైఫాయిడ్, పచ్చకామర్లు, కలరా వంటి వ్యాధులు నిర్మూలించడానికి కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తను కానీ సబ్ సెంటర్లలో సంప్రదించి అవసరమైన మందులను తీసుకోవాలన్నారు. పరిస్థితి విషమంగా ఉంటే వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకొని మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.పార్వతి, డా.చందన, నవీన్, ఎమ్ ఎల్ హెచ్ పి ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 49 రద్దు చేయాలి

**గుడిసె వాసులకు హక్కు పత్రాలు ఇచ్చి కనీస వసతులు కల్పించాలి.**

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్..**




**ప్రభాతవార్తఏటూరు నాగారం :** జీ వో నెంబర్ 49 ను రద్దు చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఐటిడిఏ ముందు ధర్నా నిర్వహించి పిఓ చిత్రా మిశ్రా ఐఏఎస్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్, జిల్లా అధ్యక్షులు దుర్గి చిరంజీవి మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులను అడవుల నుంచి వెళ్లగొట్టేందుకు కుట్రపూర్వకంగా అటవీ సంరక్షణ, జంతు జీవ వైవిధ్యం పరిరక్షణ పేరుతో అక్కడి ఆదివాసుల ప్రజా అభిప్రాయం లేకుండా జీఓ నెంబర్ 49 తీసుకొచ్చాయని, దీనివల్ల మహారాష్ట్రలోని తడోబా అంగేరి రిజర్వు ఫారెస్ట్ లతో తెలంగాణలోనే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలిపి రిజర్వు ఫారెస్ట్ గా ప్రకటించిందని, 339 ఆదివాసి గ్రామాలు ఖాళీ చేయించాలని చూస్తున్నాయని,49 జిఓ వల్ల ఆదివాసీలు వారి మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని, అడవులు జంతువులు పైన ఉన్న ప్రేమ మనసుల పైన లేదా అని, వెంటనే 49 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండలం లోని కొమరం భీం కోయగూడెం, లక్ష్మీ ్మ దేవర నాయకులగూడెం, గూడసవాసులపై ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపివేయాలని,వారికి హక్కుపత్రాలు అందజేసి,కనీస వసతులు కల్పించాలని, ఐటీడీఏ ద్వారా ఆదివాసులకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఐటీడీఏ పీవో కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ ఉంది చిరంజీవి,జిల్లా కమిటీ సభ్యులు కోటే కృష్ణారావు, కోరం చిరంజీవి, తోలం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ అధ్యక్షుడిని పరామర్శించిన లక్ష్మణ్ బాబు

*మంగపేట జూన్30, ప్రభాత వార్త ,*



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కని శ్రీనివాస్ ని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్ మణ్ బాబ పరామర్శించారు.ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి బుజం నొప్పితో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా సోమవారం ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్ మణ్ బాబు అతని ఇంటివద్దకు వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు,పప్పు వెంకట్ రెడ్డి, బీ ఆర్ టీ యు ములుగు జిల్లా అధ్యక్షులు ఎస్కె కుర్బన్ అలీ పీ ఏ సీ ఎస్ చైర్మన్ల తోట రమేష్,కునూరు అశోక్,వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,పార్టీ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,చిట్టీ మల్ల సమ్మయ్య, తాడూరి రఘు,తాటి కృష్ణ,మైనారిటీ జిల్లా అధ్యక్షులు కాజా పాషా, పార్టీ సీనియర్ నాయకులు ఈడునూరి రవీందర్, యాదండ్ల రాజయ్య, చీకుర్తి సుధాకర్, గుడిసేవ నాగేశ్వరావు,పబ్బోజు సత్యనారాయణ, భూక్యా రాజేష్,జాటోత్ గోపి,ఎలవర్తి శ్రీనివాస్,గోస్కుల లక్ష్మీ ్మ, జాన్సీ, రాణి,గోమాస చందర్ రావు, పగడాల వెంకట్ రెడ్డి, శ్రీహరి, గంగుల శ్రీనివాస్, చావల సతీష్,షోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, బీస్ సాంబయ్య, పూజారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలకు స్థలం కేటాయించాలి

**తాడువాయి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేత**

**ములుగు, జూన్ 30, ప్రభాత వార్త :** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం 2023 సంవత్సరంలో ఒక్కొక్కరికి 75 గజాలు ఇంటి స్థలాన్ని 108 మంది లబ్ధిదారులకు అందజేశారని వాటిని ఎవరికి వారికి అందిస్తే వారు గుడిసెలు వేసుకుంటారని మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున 108 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించారని ఇప్పుడు అధికారులు ప్రభుత్వం దాన్ని తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. అప్పుడు ఇంటి స్థలాలు ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషించారని అయితే అధికారులు తిరిగి ఆ స్థలాలను ఎందుకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు, అదేవిధంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందు నాయక్ మాట్లాడుతూ లబ్ధిదారులు అనేకసార్లు ఎమ్మార్వో, కలెక్టర్ కలిసినా కూడా వాళ్ల సమస్యలు విన్నవించిన కూడా పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దిడ్డి మోహన్ రావు, మాజీ సర్పంచ్ పూలూరి గౌరమ్మ, మాజీ ఎంపిటిసి ధనక నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రంగు సత్యం, సాయిరి లక్ష్మీ నరసయ్య, వహీద్, లంజబెల్లి రాంబాబు, వెంకటేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

# ఉరి వేసుకొని యువకుడు మృతి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని లక్ష్మీ ్మదేవిపేట గ్రామానికి చెందిన వలి అహ్మద్, మహమ్మద్ రజియా దంపతులు కుమారుడు మహమ్మద్ చాంద్ పాషా ఆదివారం రాత్రి ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడి తల్లి రజియా తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవలే తన మొదటి కుమారుడు మృతి చెందగా ఈ విషయాన్ని జీర్ణించుకోలేని తన రెండో కుమారుడు చాంద్ పాషా మతిస్థిమితం కోల్పోయి సోదరుని మృతి తట్టుకోలేక, జీవితం మీద విరక్తి చెంది ఉరి వేసుకుని చనిపోయినట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు ఎస్సై చల్లా రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు.

# జూలై 4న ములుగులో మెగా జాబ్ మేళా

**భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాల పండుగా**

**జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**



**ములుగు, జూన్ 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్న సంకల్పంతో సామాజిక సేవకుడు బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో జూలై 4న భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ములుగు ఎస్పిఐ రోడ్ భూక్య జంపన్న ఆఫీస్ యందు జరిగే ఈ కార్యక్రమంలో పలు ప్రఖ్యాత కంపెనీలు పాల్గొనబోతున్నాయి. ఈ జాబ్ మేళాలో 3,000కు పైగా ఖాళీలను భర్తీ చేయడానికి ఇప్పటికే పలు ప్రైవేట్ కంపెనీలు పాల్గొనేందుకు సిద్ధమయ్యాయి. సామాజిక రంగంలో చురుగ్గా ఉన్న భూక్య జంపన్న ఇప్పటికే ఉచిత కంటి ఆపరేషన్ 1987 పైగా లుకు మంది పేద పజలకు చేయించడం జరిగింది. మరియు పలు ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విశ్వాసం సంపాదించుకున్నారు. ఇప్పుడు ఉపాధి అవకాశాల పరంగా కూడా ముందంజలోకి వచ్చారు. పేదవారికి విద్య ,వైద్యం ,ఉపాధి అందించడమే తన ప్రధాన లక్ష ్యం అని అన్నారు.“పని చేసే చేతులకూ, అవకాశం కోసం ఎదురు చూస్తున్న కళ్లకూ ఒక వేదిక కావాలన్నదే ఈ జాబ్ మేళా ఉద్దేశ్యం,” అని భూక్య జంపన్న వెల్లడించారు. ఈ జాబ్ మేళాలో పదో తరగతి నుంచి బీటెక్, డిప్లొమా, డిగ్రీ, ఐటీఐ, పీజీ, విద్యార్థులు మేళాలోనే సంస్థలు ఆన్‌దస్పాట్ ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన అభ్యర్థులకు అదే రోజు ఆఫర్ లెటర్లు అందజేయనున్నాయి. ఈ సందర్భంగా రిజ్యూమే ప్రిపరేషన్, కెరీర్ గైడెన్స్, స్కిల్ మాడ్యూల్స్ వంటి సేవలు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న యువతను ఉద్దేశించి మాట్లాడుతూ “ఉపాధికి వెతకకూడదు, సృష్టించుకోవాలి. ఈ జాబ్ మేళా మీ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేస్తుంది. మీ కెరీర్‌కి ఇది మొదటి మెట్టు కావచ్చు,” అంటూ మేళాలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. భూక్య జంపన్న నాయకత్వంలో జరిగే ఈ జాబ్ మేళా స్థానికంగా ఉపాధి అవకాశాల దిశగా కీలక అడుగుగా భావించబడుతోంది. జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని కోరుతున్నారు.

# డబ్బులకు నోచుకోని డేటా ఎంట్రీ ఆపరేటర్లు

**కంప్యూటర్ ఆపరేటర్లకు నిధులు కేటాయించాలి**

**జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన ఆపరేటర్లు**

**ములుగు, జూన్ 30, ప్రభాతవార్త :** 2024 సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలలలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక విద్యా,ఉపాధి,ఆర్థిక కుల సర్వే వివరాలు డేటా ఎంట్రీ చేసిన యువకులకు,నిరుద్యోగులకు నేటికీ ములుగు జిల్లా పరిధిలో నిధులు మంజూరు కాలేదు.. తాత్కాలికంగా ఉపాధి దొరికిందని ఎంతో ఆశతో మండల ఎంపిడివోల మాటపై ఒక్కో దరఖాస్తుకు ఆన్లైన్ ఎంట్రీ చేస్తే 30 ఇస్తామని చెప్పడంతో జిల్లావ్యాప్తంగా ఉన్న యువత వివిధ గ్రామాల నుండి భోజన మరియు రవాణా ఖర్చులతో మండల కేంద్రానికి చేరుకొని ఎన్నో సాంకేతిక ఇబ్బందులు సైతం ఎదుర్కొని సర్వే వివరాలు డేటా ఎంట్రీ చేయడం జరిగింది. అయినా గాని నేటికీ నిధులు రాలేదు. ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పై నుండి నిధులు రాలేదని, అదిగో వస్తాయి ఇదిగో వస్తాయని కాలయాపన చేస్తున్న పరిస్థితుల్లో ఈ సమస్యపై నేడు జిల్లా కలెక్టర్ కి మంగపేట మండలం మరియు గోవిందరావుపేట మండలం నుండి సర్వే వివరాలు డేటా ఎంట్రీ చేసి డబ్బుల కోసం ఎదురుచూస్తున్న బాధితులతో కలిసి కలెక్టర్ గారిని గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# సదానందం సేవలు స్ఫూర్తి దాయకం

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోలీసు శాఖలో 42 ఏళ్ల సేవలు అందించి, సోమవారం పదవి విరమణ పొందిన ఆర్ ఎస్సై కే. సదానందం సేవలు స్ఫూర్తిదాయకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవి విరమణ పొందిన సదానందంను ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ, ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవీవిరమణ అనంతరం ఎలాంటి సమస్యలు ఎదురయినా తనను సంప్రదించవచ్చని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ. ఏ. నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, రత్నం, శ్రీకాంత్, పోలీసు అధికారుల నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన సదానందం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఆర్ఐ సైదులు, ఆర్ ఎస్సై రమేష్ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు అధికారుల మధ్య నలుగుతున్న కార్మికులు

భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

ఇద్దరు అధికారుల మధ్య ఏర్పడిన విభేదాల మూలంగా సింగరేణి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకరు గని మేనేజర్, మరోకరు సేఫ్టీ ఆఫీసర్ కాగా ఇద్దరి మధ్య నెలకొన్న విభేదాలతో భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కోంటున్నారు. సమస్యలతో ఒకరి దగ్గరికి వెళితే మరోకరు అడ్డుతగులుతూ కార్మికులను తీవ్ర మనస్థాపంకు గురి చేస్తున్నారు. గత కొంత కాలంగా కేటికే 1వ గనిలో జరుగుతున్న తీరుపై ఏరియా స్థాయి అధికారులు సైతం స్పందించకపోవటం గమనార్హం. కేటికే 1వ గనికి చెందిన గని మేనేజర్, సేఫ్టీ ఆఫీసర్ మధ్య గత కొంత కాలంగా మనస్పర్ధలు రావటంతో ఆ గనికి చెందిన కార్మికులకు శాపంగా మారింది. ఆ గనికి చెందిన సేఫ్టీ ఆఫీసర్ కార్మికులను స్వంత పనులకు పురమాయించటం, అందుకు గని మేనేజర్ అడ్డుతగలంతో సమస్య తీవ్ర రూపం దాల్చింది. గని మేనేజర్, గతంలో పనిచేసిన ఆఫీస్ సూపరెండెంట్ కలిసి కొంత మంది కార్మికులకు ఫ్రీ మస్టర్, ఓటీలు వేసారని ఉన్నతాధికారులకు పిర్యాదు అందటంతో రికార్డులను పరిశీలన చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా గని మేనేజర్కు, సేఫ్టీ ఆఫీసర్ మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయని కార్మికులు వాపోతున్నారు. వారి ఇద్దరి విభేదాలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తమ్ముడిపై అన్న గొడ్డలితో దాడి

కాటారం, జూన్ 30, ప్రభాతవార్త



తమ్ముడిపై అన్న గొడ్డలితో దాడి చేసిన సంఘటన సోమవారం కాటారం మండలంలో చోటుచేసుకుంది. మద్దులపల్లి శివారులో ఉన్న రెండు ఎకరాల భూమి విషయంలో ఇట్టి తగాదా చోటుచేసుకుంది. గతంలో వీరి మధ్య భూతగాదాలు జరిగాయి. ఇరువురి అన్నదమ్ములకు రెండు ఎకరాలు ఉండగా ఎకరం ఎకరం గతంలో పంచుకున్నట్లు తెలిపారు. తమ్ముడు తోటపల్లి దేవేందర్ రెడ్డికి చెందిన ఎకరం భూమిని మద్దులపల్లికి చెందిన వారికి కౌలుకు ఇచ్చినట్లు తెలిపారు. మరో ఎకరం భూమిని దేవేందర్ అన్న తోటపల్లి వెంకటరెడ్డి సాగు చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో దేవేందర్ రెడ్డి కౌలుకు ఇచ్చుకున్న భూమిని కూడా వెంకటరెడ్డి సాగుచేస్తుండడంతో కౌలుకు తీసుకున్న వారు దేవేందర్ రెడ్డి కి సమాచారం చేరవేశారు. దీంతో దేవేందర్ రెడ్డి అట్టి భూమి వద్దకు వెళ్లి అన్న వెంకటరెడ్డిని నా భూమి ఎందుకు సాగు చేస్తున్నావ్ అంటూ అడగడంతో ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టి గొడ్డలితో దాడి చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా వెంకటరెడ్డి దాడి చేస్తున్న క్రమంలో వెంకటరెడ్డి భార్య, కూతుళ్లు సైతం దేవేందర్ రెడ్డిని పట్టుకొని ఉన్నట్లు తెలిపారు. ఇట్టి విషయంలో స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సారాయి అమ్మకదారునికి జరిమానా

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

మహబూబాబాద్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలం టేకులతండాకు చెందిన మాలోతు బాబు గతంలో సారాయి రవాణా చేస్తూ పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేసి డోర్నకల్ తహశీల్దారు ఎదుట బైండోవర్ చేసినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ అధికారి చిరంజీవి తెలిపారు. అతడు మరల సారాయితో పట్టుపడగా అతనిపై కేసు నమోదు చేసి తహశీల్దారు ముందు హాజరుపరుచగా తహశీల్దారు అతనికి రూ.30వేలు జరిమానా విధించగా అట్టి జరిమానాను అతడు చెల్లించాడని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలి

### -మరిపెడ ఎంఈవో అనితాదేవి

మరిపెడ,జూన్30,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలపై పిల్లల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించాలని మరిపెడ మండల ఎంఈవో అనితాదేవి అన్నారు. సోమవారం మరిపెడ మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పాఠశాలలకు చెందిన యూనిఫాంలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ యేడాది బడిబాటలో వచ్చిన అడ్మిషన్లు ఎఫ్ఆర్ఎస్, ఎండిఎం యాప్లో నమోదు చేయాలన్నారు. తరగతివారి, విషయవారి అభ్యసన ఫలితాల గుర్తింపు, సాధన, వర్క్ బుక్స్, కాపిరైటింగ్స్ ద్వారా పఠన, లేఖన సామర్ధ్యాలను సాధన, బేస్లైన్ టెస్ట్ ద్వారా వెనుకబడిన విద్యార్థుల గుర్తింపు, యాక్షన్ప్లాన్ ద్వారా కనీస అభ్యసన సామర్ధ్యాలు సాధించేలా చూడాలన్నారు. నాణ్యమైన చదువును, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడం మన ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులంతా తప్పకుండా సమయపాలన పాటించాలని అన్నారు. మండలంలో 3వేల మంది నిరక్షరాసులను గుర్తించామని వారిని త్వరలో పాఠశాలలో చేర్పించడానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో పరిమి విజయ, ఏపిఎం రాములు, మండలంలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ భీంసాగర్ పదవీవిరమణ

మహబూబాబాద్ టౌన్,జూన్30,ప్రభాతవార్త:

మహబూబాబాద్లోని స్థానిక ఐఎంఏ హాల్లో డాక్టర్ భీంసాగర్ పీడియాట్రిక్ పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డియంహెచ్వో డాక్టర్ రవిరాథోడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భీంసాగర్ చేసిన సేవలను కొనియాడారు. కోవిడ్ సమయంలో వారు చేసిన కృషి అమోఘం అన్నారు. భవిష్యత్తులో వారు అనేక సేవలు చేయా లని ఆకాంక్షించారు. ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, వైద్యులు నెహ్రు, రమేష్, వైదేహి, చంద్రశేఖర్, టిఎన్జీవోస్ అధ్యక్షులు శ్రీనివాస్, బొడ్డ మధుసూదన్రావు, సుగుణాకర్, వీరన్న, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలకు సంకాబద్రినారాయణ ఆర్థికసాయం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్30,ప్రభాతవార్త:



మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సంకా బద్రినారాయణ తన పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ తోడుసు విజయలక్ష్మిలకు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సోమవారం రూ.50వేల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సంకా బద్రినారాయణ మాట్లాడుతూ తన సహాయసహకారాలు పాఠశాలకు ఎల్లప్పుడు ఉంటాయని, విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం సంకాబద్రినారాయణను బంగారు ఉంగరం, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎపిసి చైర్మన్ వీరలక్ష్మి మాట్లాడుతూ మా గ్రామ పాఠశాలను యుపిఎస్ నుండి ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరణ కోసం తీవ్రంగా కృషిచేసి హైస్కూల్గా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య, రమాదేవి, పరమాత్మాచారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌస్ సేవలు అభినందనీయం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్30,ప్రభాతవార్త:



జిల్లాలోని డోర్నకల్ గ్రంథాలయంలో అంటెడర్గా విధులు నిర్వహించిన ఎం.డి గౌస్ సేవలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత అన్నారు. సోమవారం జిల్లా గ్రంథాలయంలో గౌస్ పదవీవిరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ను శాలువ, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులకు విజ్ఞాన సేవ చేసి అభిమానం సంపాదించుకున్నాడన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తించినప్పుడే ప్రజలు వారిని కలకాలం గుర్తించుకుంటారన్నారు. పదవీవిరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజేందర్, సి.హెచ్ రవి, రుద్రారపు వీరేందర్, వసీం, అక్రమ్, రెహానా, అక్తర్బీ, శంకర్, భూలక్ష్మి, ఉపేందర్, శ్రీకాంత్, నరేందర్, జానకి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

### కాటారం డిఎస్పి సూర్యనారాయణ

మల్హర్ రావు, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తుండ్ల, కిషన్ రావు పల్లి, ఆదువాలపల్లి గ్రామాలలో సోమవారం కాటారం డిఎస్పి ఏ. సూర్యనారాయణ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 48 లీటర్ల గుడుంబా మరియు 600 లీటర్ల బెల్లం పానకం పట్టుకొని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గ్రామాలలోని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అదేవిధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు పి ఎస్ ఐ మహేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టి నిర్ణయంతోనే సంఘం అభివృద్ధి

**కొత్త తరం కు విధి విధానాలు**

**తెలిపే బాధ్యత సభ్యులదే**

**మాజీ ఎమ్మెల్యే అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి**

*భీమదేవరపల్లి జూన్ 30 ప్రభాతవార్త:*




సహకార సంఘం అభివృద్ధి సంస్థ నిర్ణయంతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి అన్నారు . సోమవారం రోజున ఎం సి ఆర్ సి ప్రధాన కార్యాలయం నందు ఇటీవల జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో ఐదు డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకవర్గం సభ్యులు సమావేశమై ఎన్నికైన ఐదు డైరెక్టర్లలో అధ్యక్షులుగా ప్రవీణ్ రెడ్డి ఉపాధ్యక్షులుగా గజ్జి వీరయ్య ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి కోదండరాములు ఆధ్వర్యంలో అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షులుగా, గజ్జి వీరయ్య ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కాశీ విశ్వనాథరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ 1956 లో స్థాపించబడిన ముల్కనూర్ సహకార సంఘం విధి విధానాలను అనుసరిస్తూ సభ్యులు క్రమశిక్షణతో సంఘం అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు. 1987 లో సంఘం సభ్యులకు కోరిక మేరకు ఒత్తిడి కారణంగా అధ్యక్ష పదవి చేపట్టి 10 కోట్లతో ప్రారంభమైన 400 కోట్ల వ్యాపారం కొనసాగిస్తున్నామని అన్నారు. సహకార సంఘంలోని అనేక సమస్యలను అధిగమిస్తూ సంఘం నుండి పొందిన సభ్యుల అప్పులను సేకరిస్తూ రైతుల అవసరాలకు, సంక్షేమ పథకాలు, లాభాలను, ప్రతి సంవత్సరం సంఘ సభ్యులకు అందిస్తున్నామని అన్నారు. సంఘంపై వ్యక్తిగత విమర్శలు చేయవద్దని సూచించారు. ముల్కనూరు సన్నఘ స్ఫూర్తితో సంఘాలు ఏర్పడిన ఎక్కువ కాలం నిలువ లేదని గుర్తు చేశారు. ముల్కనూర్ సంఘ సభ్యులు క్రమశిక్షణతో, ఉండడం వల్లనే సంఘం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముల్కనూర్ సహకార సంఘ స్ఫూర్తితో మహిళ డైరీ, తో పాటు పొదుపు సంఘాలు ఏర్పాటు అన్నారు. కొత్త తరం సభ్యులకు సంఘం యొక్క విధి విధానాలను తెలిపే బాధ్యత ప్రతి సభ్యుడుదని అన్నారు. అనంతరం సంఘ సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులకు, నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు కంది రవీందర్ రెడ్డి అంబాల రాములు బేల కనకమ్మ వీర్ల మూగయ్య శవ్వల బుచ్చయ్య గుగ్లోత్ బాసు బొల్లంపల్లి వీరారెడ్డి మండ శ్రీనివాస్ కర్రె మహేందర్ సంఘం జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*



ఎల్కతుర్తి మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆర్ఎంపి వైద్యుడు చిర్ర సుదర్శన్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓధర్చి మృతుని చిత్రపటనికి నివాళులు అర్పించి కుటుంబానికి మండల ఆర్ ఎంపీ పిమ్ పీ ల యూనియన్ తరఫున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందనీ వారన్నారు. మండల అధ్యక్షులు ఆడెపు . బి సంతోష్. జీ లక్ష్మీ నారాయణ ఎస్ రమేష్ సాతురి ప్రభాకర్ ఎర్రగొల్ల తిరుపతి చిర్ర ఉదయచందర్. ఎర్రోళ్ల సదానందం. శ్రీపతి నరేందర్ ఏ.కృష్ణమూర్తి కే.సదానందం .జి రాజు సిహెచ్ చారి జి ప్రశాంత్ . కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూభారతి పోర్టల్‌లో సమస్యలను పరిష్కరించేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని, రెవెన్యూసదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరతగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. రెవెన్యూకు సంబంధించిన వివిధ అంశాలపైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆర్డిఓ, తాసిల్దారులతో కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు అన్ని దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. జాతీయ, సాంఘిక కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తులకు సంబంధించి తొందరగా వెంటనే విచారణచేసి ప్రతిపాదనలని పంపించాలన్నారు. సీఎం ప్రజావాణికి ప్రాధాన్యత ఇవ్వాలని, మండలస్థాయిలోనే సమస్యలను తొందరగా పరిష్కరిస్తే జిల్లాస్థాయిలో జరిగే గ్రీవెన్స్ కి తక్కువమంది వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు కూడా సౌలభ్యంగా ఉంటుందన్నారు .తహసీల్దార్‌స్థాయిలో జారీచేసే కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్‌లను నిర్దేశిత గడువులోగా ఇవ్వాలన్నారు. ముఖ్యంగా కొత్తవిద్యా సంవత్సరం ప్రారంభం అయినందున విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్‌లను త్వరగా జారీ చేయాలన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల శాంతిదీక్ష

**నిమ్మలమనోహర్**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూన్ 30న మండల కేంద్రములో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఒక్కరోజు శాంతి దీక్ష చేయడం జరిగిందనీ వారు తెలిపారు . ఈ శాంతి దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం 2,1న మొదలై 2014 వరకు కొనసాగి దాదాపు మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకోవడం జరిగింది ఈ యొక్క ఆత్మ బలిదానాల వల్లనే తెలంగాణ సాధించుకోవడం జరిగిందనీ తెలంగాణ వచ్చిక నీళ్ల నిధులు నియామకాలు విద్య వైద్యం అని చెప్పి ఎన్నో చెప్పి పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉరగబెట్టింది ఏమీ లేదని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు అందులో ఆరో గ్యారెంటీ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం చెప్పడం జరిగింది ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చినటువంటి హామీలు ఇప్పటివరకు ఉద్యమకారుల గురించి కనీసం అసెంబ్లీలో ఉద్యమకారుల గురించి ఒక మాట మాట్లాడినటువంటి ప్రభుత్వం దాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర పిలుపుమేరకు ఈ మండల ఎదుకోటలో శాంతియుత దీక్ష చేయడం జరిగిందనీ ఈసందర్భంగా అన్నారు ముఖ్యంగా మా డిమాండ్స్ 250 గజాల ఇంటి స్థలము, జార్ఖండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారుడికి 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారుల కొరకు పదివేల కోట్లతో ఒక బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారుల పిల్లలకు విద్యా వైద్యం , రైల్వే, బస్సు పాసులు , డిమాండ్ చేస్తున్నాము, ఈ యొక్క మా న్యాయమైన డిమాండ్స్ ను నెరవేర్చని యెడల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తా చూపుతామని డిమాండ్ చేసినట్లు మిడియాధ్వార తెలిపారు , సంఘీభావంగా బీఎస్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుల రాజు ,బీఎస్పీఎస్ సీనియర్ నాయకులు ఎనగందుల శంకర్, బోయిని బాబు, సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్ ,తెలంగాణ భూ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రఘు, బీఎస్పీ సీనియర్ నాయకులు కామెర లక్ష్మణ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు ,సిపిఐ నాయకులు తండ మొండయ్య,గడ్డం సంజీవ్ , రేణిగుంట్ల, సాంబయ్య, సంఘీభావం తెలిపారు, కార్యక్రమంలో మర్రి శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, మేకల ,మర్రి అమరేందర్, పుట్ట ప్రతాప్ ,వంగ రమేష్, ముద్ర కోళ్ల శాంతమ్మ, పోతర బోయిన వజ్రమ్మ, పోతర బోయిన విజ్జమ్మ, మేకల భాగ్యమ్మ, చది రాధమ్మ, చదిరం ఎల్లమ్మ,, తదితరులు పాల్గొన్నారు,




## పదవి విరమణ చేసిన మిస్సన్ భగీరథ ఏఈ దొడ్డ సుభాష్ రెడ్డి

**హాజరైన ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ నాయకులు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలకేంద్రంలో ఏఈ పీఆర్ఒ గా విధులు నిర్వహించిన దొడ్డ సుభాష్ రెడ్డి వారి సతీమణికి సోమవారం రోజున మండల తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు రాజకీయ నాయకులు ఏఈ లు డీఈ ల సమీక్షములో స్థానిక గార్డెన్లో పదవి విరమణ చేశారు మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ గా సుభాష్ రెడ్డి చేసిన సేవలు హుజురాబాద్ ఖమ్మం భద్రాచలం ధర్మసాగర్ పలు ప్రాంతాల్లో వృత్తినిత్య వివిధ ఏరియాలలో పనిచేసి వృత్తిపై నమ్మకంతో పనిచేసిన వ్యక్తి అని ఈ సందర్భంగా తోటి ఉద్యోగస్తులు ఆయనను కొనియాడారు వృత్తిలో సుభాష్ రెడ్డి నైపుణ్యత కలవారని పదవి విరమణ చేయడం బాధ అయినప్పటికీ ఉద్యోగరీత్యా పదవీ విరమణ చేయడం సహజమని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయకుమార్ సూపరిటెంట్ రమేష్ ఇఓఆర్ డి రవిబాబు ఏ ఈ వెంకటరామరెడ్డి మిషన్ భగీరథ ఏఈ అనిల్ కాషా బహిరుద్దీన్ డిఈ బాలరాజ్ మిషన్ భగీరథ ఏఈలు డి ఇ లు హాజరై నారు పంచాయతీ కార్యదర్శులు గణపతి తోపాటు శ్రీపతి రవీందర్ గౌడ్ శ్రీనివాస్ నగేష్ కమలాపూర్ ఎంపీడీవో ఏఈ రాజమల్లారెడ్డి మాజీ ఎంపీటీసీలు యశోద రాజేశ్వరరావు సంతాజి మాజీ సర్పంచులు దుగ్యాన్ని సమ్మయ్య మొదలగువారు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు...

## మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని దామెర గ్రామానికి చెంది టి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొర్రె రాజేశ్వరరావు తల్లి. గొర్రె పోచమ్మ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసి మృతదేహానికి నివాళులర్పించిన ఎల్కతుర్తి మండల తీ.ఠ.ఠీ పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఎల్కతుర్తి సొసైటీ బ్యాంక్ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఎల్కతుర్తి మాజీ వైస్ ఎంపీపీ తంగడ నగేష్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె.మహేందర్ హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ.డైరెక్టర్తంగడ మహేందర్ నాయకులుసాతురి శంకర్ సూరారం గ్రామ మాజీ సర్పంచ్ కుర్ర సాంబమూర్తి ఉపాసి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీచేసిన ఆర్‌జేడీ

*జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :*
విద్యార్థులు బోధనలో భాగస్వామ్యం అయినప్పుడు మాత్రమే మనం ఆశించిన అభ్యసన సామర్థ్యాలు సాధిస్తామని రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ) విజయలక్ష్మి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం జిల్లాలలోని లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జనగాం మండలం చౌడారం గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని రీజినల్ జాయింట్ డైరక్టర్ పాఠశాల విద్యా హైదరాబాద్ విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) దర్శనం భోజన్నతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా తరగతి గదులలో బోధన జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. బోధనలో



కృత్యాల వినియోగం జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు బోధనలో భాగస్వామ్యం అయినప్పుడే మాత్రమే మనం ఆశించిన అభ్యసన సామర్థ్యాలు సాధిస్తాం అని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్నభోజనం మెను ప్రకారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ప్రణాళిక ప్రకారం చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకోవాలని సూచించారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం చౌడారంను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. వీరివెంట జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనంభోజన్న, మండల విద్యాశాఖ అధికారి విష్ణుమూర్తి, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.రాణి, శ్రీలత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు సరోజనకు ఘనసన్మానం

*జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :*
జనగామ జిల్లాకేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు సరోజన పదవీ విరమణోత్సవం సందర్భంగా సోమవారం ఘనంగా సన్మానించారు. గత 36సంవత్స రాలుగా ఐటీడీఏలోని వివిధ పాఠశాలలో పనిచేస్తూ 2022నుండి జనగామలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తూ మే 2025నుండి పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలుగా పని చేస్తూ పదవీవిరమణ



చేశారు. కాగా, సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవీవిరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏసీఎంఓ ఇర్ప సారయ్యదొర మాట్లాడుతూ 1989లో కొత్తగూడ మండలంలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి గిరిజన విద్యార్థుల జీవితంలో వెలుగును నింపారన్నారు. స్టాఫ్ సెక్రటరీ భూక్యవాసు మాట్లాడుతూ వీడ్కోలు అంటే "మళ్ళీ కలిసే వరకు మంచిది జ్ఞాపకంగా మిగలాల్సిన కలయికలోని చివరి క్షణాలు" అన్నారు. మీశేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.లచ్చిరాం, బి.సోమ్లా, ఉపాధ్యాయులు, రతన్ సింగ్, జయరాం, రాములు, పరమేశ్వర్, స్వప్న, శత్రు, వీరన్న, రాజయ్య, స్వాతి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో చెరువులు నింపుతాం: ఎమ్మెల్యే పల్లా

*బచ్చన్నపేట, జూన్ 30 ప్రభాతవార్త :*
గోదావరి జలాలతో త్వరలో చెరువులు, కుంటలు నింపుతామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కన్నెబోయిన గూడెం. తపాస్‌పల్లి ద్వార రిజర్వాయర్లు నింపి అనంతరం చెరువుల్లోకి నీళ్ల విడిచి పెడ్తామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత బీఆర్‌ఎస్ హయంలో పదేళ్లగోదావరి జలాలతో త్వరలో చెరువులు, కుంటలు నింపుతామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కన్నెబోయిన గూడెం, తపాస్పల్లి ద్వార రిజర్వాయర్లు నింపి అనంతరం చెరువుల్లోకి నీళ్ల విడిచి పెడ్తామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత బీఆర్‌ఎస్ హయంలో పదేళ్ల చెరువులు, కుంటలు నింపామన్నారు. దాంతో రైతులకు సంబందించి బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు పెరిగి రెండు పంటలు పండించారని



అన్నారు. రైతన్నలు సంతోషం ఉండేవారని అన్నారు. నేడు కాంగ్రేస్ ప్రభుత్వహయంలో రెండేళ్ల కావస్తున్నా గోదావరి జలాలతో చెరువులు నింపడం లేదన్నారు. ముఖ్యంగా అధికారులకు చెరువులు నింపుదామన్న చిత్తశుద్ధి లేదన్నారు. దానికి తోడు ఈ ప్రాంత నాయకులు పట్టించుకోవడం లేదన్నారు.

# బ్యూటీఫికేషన్ పనులు వేగవంతంగా చేపట్టాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :*
జనగామ మున్సిపాలిటీ బ్యూటీఫికేషన్ పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్‌కుమార్ మున్సిపల్ అధికారులతో కలిసి జనగామ మున్సిపాలిటీ నోటిఫికేషన్ పనులను పర్యవేక్షించారు. బస్టాండ్ వద్ద హన్మకొండ రోడ్డులో ఏర్పాటు చేయనున్న సూర్యనమస్కారం స్టాట్యూ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం పాలకుర్తి సోమేశ్వరస్వామి కళ్యాణ మండపంలో చేపడుతున్న పనులను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులుగా ఆదేశించారు. అనంతరం ముక్త్ భారత్ కార్యక్రమంకింద లింగాపూర్ మండల పిహెచ్‌సి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. సీజనల్



వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మందులను నిలవలను పరిశీలించి ప్రజలకు అవసరమయ్యే మందులను ముందస్తుగా నిల్వ ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఏఈ మహిపాల్ యాదవ్, వైద్య అధికారులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్‌ఎస్ నేతలు

*బచ్చన్నపేట, జూన్ 30 ప్రభాతవార్త :*
జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వరెడ్డిని సోమవారం హైద్రాబాద్లోని తననివాసంలో మండల బీఆర్‌ఎస్‌నేతలు కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆరోగ్యం కుదుటపడి జనగామ ప్రజల సేవ కోసం ప్రజాక్షేత్రంలో కలువాలని వారు దేవుడుని కోరుకుంటున్నారు. సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి



ఆధ్వర్యంలో పల్లాను కలిసి పరిస్థితిని ఆడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ఫిరోజ్, బాలసిద్ధులు, ఇమ్మడి జితేందర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, కోనేటి స్వామి, బొమ్మెన ఆంజనేయులుగౌడ్, కరికె కరుణాకర్, ఆజీం, లక్కిరెడ్డి చందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



# సీసీకెమెరాలు అందించిన చాంబర్‌ఆఫ్ కామర్స్



*జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :*
జనగామ పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా చాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున జనగామ పోలీసుశాఖకు రూ.3.20లక్షల విలువైన సీసీకెమెరాలు ఇతర సామాగ్రిని అందచేశారు. ఈసందర్భంగా సోమవారం జనగామ పట్టణ సుందరీకరణకు గాను జనగామ ఏసీపీ పండరీచేతన్ నితిన్, సీఐ పి.దామోదర్‌రెడ్డిలకు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఇతర సంఘాల సభ్యులు సీసీకెమెరాల సామాగ్రిని వారికి అందచేశారు. ఈసందర్భంగా ఏసీపీ పండరీచేతన్ నితిన్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో సీసీకెమెరాల ఏర్పాట్ల వల్ల చాలా వరకు సమస్యలను పరిష్కరించవచ్చునని అన్నారు. ఈసందర్భంగా సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారిని అభినందించారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో వైద్య శిబిరం

*తరిగొప్పుల, జూన్ 30 ప్రభాతవార్త :*



ఆయుష్మన్ ఆరోగ్య శిబిర్ కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండల కేంద్రంలోని కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిడిఓ దేవేందర్‌రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు వహిస్తూ పరిపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, వైద్యుడు ప్రశాంత్,ఏ ఎన్‌ఎం వసంత రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక

## - తహసీల్దార్ మోసిన్ ముజ్జభా

*రఘునాథపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ ఎండీ.మోసిన్ ముజ్జభా అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తమ గ్రామాల్లో కార్యదర్శులతో ఉచితఇసుక కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇటీవల ఇచ్చిన అనుమతుల ద్వారా కొంతమంది లబ్దిదారులు ఇసుక ట్రిప్పులు పోనూ వారికి కావల్సిన మిగతా ఇసుకను పంచాయితీ కార్యదర్శిలు కూపన్లు జారీ చేస్తారని తహసీల్దార్ తెలిపారు.

# నోట్‌బుక్స్ పంపిణీ

*నర్మెట, జూన్ 30 ప్రభాతవార్త :*



నర్మెట మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రైసింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారు సమకూర్చిన నోటు పుస్తకాలను హెచ్‌ఎం నీలంవేణు తల్లిదండ్రులు లేని విద్యార్థులకు సోమవారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, అనాథలమని ఎవరూ బాధపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఏనుగుల వేలంగిని, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, నునసావత్ రామకృష్ణ, ఉపాధ్యాయులు త్రిపురారి పద్మ, వలబోజు సంధ్య పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

**-బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్**

*నర్సంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)*



తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన శాంతియుత దీక్షకు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులకు అప్పటి తొలి తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వము కేసిఆర్ రెండు సార్లు ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల నిర్బంధం, రైల్‌రోకోలు, సకల జుల సమ్మెలు చేసిన ఉద్యమకారులకు పట్టించుకోక ఎటువంటి న్యాయం చేయలేదని అన్నారు. 2023 సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ఎన్నికల మానిఫెస్టోలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు 250 జగాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్ ఫ్రీగా రైల్వే బస్సు పాస్‌లతో పాటు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోక పోతే తెలంగాణ రాష్ట్రంలో అందరిని కలుపుకొని ఉద్యమించడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ హెచ్చరించారు. దీక్ష అనంతరం దీక్షలో పాల్గొన్న ఉద్యమనాయకులకు నిమ్మరసం ఇచ్చిన దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు బేతి విశ్వబంధు, మద్దెల శ్యామ్‌కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, యువజన సంఘం కార్యదర్శి గోవగాని నాగరాజుగౌడ్, బీసీ సంఘం నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, మారపాక రమేష్‌ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్‌లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పొదుపులతో ఆర్థికాభివృద్ధి సాధ్యం

*నర్సంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)*




చిన్న చిన్న మొత్తాల ద్వారా పొదుపులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని పాకాల మహిళా బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి తెలిపారు. పట్టణంలోని శాంతినగర్‌లోని మహిళా బ్యాంక్ కార్యాలయంలో 24వ వార్షిక మహసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాక్స్ సొసైటి అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను డిపాజిట్లు రెండు కోట్లకు పైగా ఉన్నట్లు తెలిపారు. 2000 సంవత్సరంలో ప్రారంభమైన మహిళ బ్యాంకు 236 సంఘాలు, బృందాలతో ఆర్థిక అభివృద్ధి దిశలో ముందుకు కొనసాగుతున్నట్లు తెలిపారు. 3000 పైచిలుకుల సభ్యులు గల సంఘంలో పాడి గేదె రుణాలు, వ్యాపార రుణాలతో పాటు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాక్స్ కోశాధికారి ఇమ్మడి పద్మ, డైరెక్టర్ గొర్రె రాధ, గండు శ్రీదేవి, గాధగోని నిర్మల, రాపాక మాణిక్యం, మండల పద్మ, దేవులపల్లి వాణి, గొడిశాల వనజ, బొమ్మగాని మంజుల, గొడిశాల రజిత, లీగల్ అడ్వైజర్ పెండెం శివానంద్, సిబ్బంది కీసరి విజయ,, పాకాల రంజిత్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, జూన్ 30, (ప్రభాతవార్త)*

షాపు యజమానులు నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో విత్తనాల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టాకు రిజిస్టర్, రశీదు పుస్తకాలను పరిశీలించారు. నిల్వ ఉన్న సరుకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం చెల్లిన మందులు రైతులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలను అమ్మితే తప్పకుండా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎరువులు, విత్తనాలు, ఎంఆర్‌పి ధరలకు అమ్మాలన్నారు. అనంతరం మందుల, ఎరువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కే.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

*దుగ్గొండి, జూన్ 30, (ప్రభాతవార్త)*



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భిణీస్త్రీలకు వైద్య పరీక్షలు, రక్తపూత, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సిబ్బంది అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్స సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎంలు కోమల, విజయలక్ష్మి, సరిత, కత్తి సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, వాణిక్య, ఆశాలు, రజిత, జయశ్రీ, శ్రీమాత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

*దుగ్గొండి, జూన్ 30, (ప్రభాతవార్త)*



విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ముందుగా ఆహారం, కూరగాయలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనాలను తయారు చేసే ముందు వంట పాత్రలను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందేవిధంగా చేయాలన్నారు. రుచికరమైన భోజనం విద్యార్థులకు అందిస్తే చదువుల్లో చురుకుగా ఉంటారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, పీడీ ఐలయ్య, ఉపాధ్యాయురాలు లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గిరిజన బాలుర వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలి

*నర్సంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)*



గిరిజన బాలుర వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ఏబీఎస్‌ఎఫ్, బీఎస్ఎఫ్, స్వేరోస్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ పరిధిలో వడ్డెర కాలనీ సమీపంలో ఉన్న గిరిజన బాలుర వసతి గృహంలో ఉన్న గిరిజన విద్యార్థులు, విద్యను అభ్యసించేందుకు నర్సంపేట పట్టణ పరిధిలో సుమారు రెండు కిలోమీటర్లు, నడుచుకుంటూ వెళుతూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని అన్నారు. వర్షాకాల సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ వెళ్లే పరిస్థితి నెలకొందని తెలిపారు. అధికారులు స్పందించి బాలుర వసతి గృహాన్ని, ఆశ్రమ పాఠశాలగా మార్చి గిరిజన విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆన్లైన్ ఓరియంటేషన్ సదస్సు

*నర్సంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేట ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉన్నత విద్యా మండలి (హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్) తెలంగాణ ఆధ్వర్యంలో ఆన్లైన్ విధానంలో ఓరియెంటేషన్ సదస్సును నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ తెలిపారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన 2025-26 ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పిస్తూ, ఉన్నత విద్యలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులపై విద్యార్థులు నేర్చుకోవాల్సిన పరిజ్ఞానం, నిర్ధారించుకోవాల్సిన లక్ష్యాలు, వాటిని సాధించడానికి అనుసరించవలసిన వ్యూహాలు వంటి పలు అంశాలపై చర్చిస్తూ, ఉన్నత విద్య మండలి వివిధ రంగాల నిపుణులతో సంస్థలతో ఏర్పరచుకున్న ఒప్పందాలను వివరిస్తూ, విద్యార్థి యొక్క ఉన్నతికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేసి విద్యార్థులకు, విద్యా సంస్థలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరుపున ప్రథమ సంవత్సరం విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్‌తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ

*నెక్కొండ, జూన్ 30, (ప్రభాతవార్త)*

నెక్కొండ పట్టణ కేంద్రంలోని నందమూరినగర్ కాలనీలో హైమ ఇందిరమ్మ ఇంటికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు ఇంటిని నిర్మించాలనే లక్ష్యంగా ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రవేశపెట్టి లక్షలాది మంది ప్రజలకు ఆశ్రయాన్ని కల్పిస్తుందని దీనిని లబ్ధిదారులు నిబంధనల మేరకు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిప బండి శివ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు శిరీష, గంధం కవిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, ఈదునూరి దిలీప్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొంగర దినేష్, వల్లందాస్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రాంతాలలో శుభ్రత పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*భూపాలపల్లి రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :*

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025 లో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామాల స్వచ్ఛతలో ముందుండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025 కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి "ఒక అడుగు స్వచ్ఛత వైపు" అనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రత, పారిశుధ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలు యాప్ డౌన్లోడ్ చేసుకుని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాల పరిస్థితులపై అభిప్రాయాలను తెలియచేయవచ్చని పేర్కొన్నారు. ఇది గ్రామాల్లో శుభ్రతకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో ప్రధానంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి గ్రామ ప్రజలు ముందుకొచ్చి తమ గ్రామాన్ని మోడల్ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. మీ అభిప్రాయమే మీ గ్రామ భవిష్యత్‌ను మారుస్తుందని, స్వచ్ఛతను అలవాటు చేసుకుని, ఆరోగ్యకరమైన జీవనాన్ని ముందుకు తీసుకెళ్లడంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ బాలకృష్ణ, ఆర్డిఓ రవి, ఎస్పిఎం కన్స్ ల్టెంట్స్ భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ మిల్లెట్స్ విక్రయాలకు కలెక్టరేట్లో స్థానం

*భూపాలపల్లి రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :*

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలతో కలెక్టర్ ముఖాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రజల దైనందిన జీవనశైలిలో మిల్లెట్స్ వినియోగం ఆరోగ్య వరంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు. అందుకే చెల్పూర్ మిల్లెట్ యూనిట్ ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ అవసరముందని, ఇందుకోసం ప్రత్యేకంగా కలెక్టర్ కార్యాలయంలో మిల్లెట్ క్యాబిన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మిల్లెట్స్ విక్రయాలు, వ్యాపారం విస్తరణకు రుణాలు అవసరత, తదితర అంశాలను మహిళలతో చర్చించిన కలెక్టర్ అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డీఆర్డీఓకు సూచించారు. ఇలాంటి యూనిట్లు నిర్వహణ వల్ల మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. డిఆర్డిఓ బాలకృష్ణ, చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వాహకులు రమాదేవి, రజిత, ప్రవళిక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*చిట్యాల, జూన్ 30 ప్రభాతవార్త:*



మండలంలోని వివిధ గ్రామాలలో పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం పరామర్శించి, ఓదార్చారు. తిరుమలాపురం గ్రామానికి చెందిన మృతుడు కంచర్ల పోషాలు, మండల కేంద్రానికి చెందిన మృతురాలు చింతకింది రాజమణి, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్ హకీం పాషా, సకినాల కుమారస్వామి, ల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి దబ్బెట అనిల్, యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, జిల్లా, మండల నాయకులు మృతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఉపకరణాల కోసం దివ్యాంగుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

*భూపాలపల్లి రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అర్హత కలిగిన దివ్యాంగులు ఉపకరణాల కోసం వచ్చే నెల 5వ తేదీ వరకు గడువు పొడగించినట్లు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి మల్లేశ్వరి గారు ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి కేటాయింపు చేసిన పరికరాలు:రెట్రో ఫిట్మెంట్ స్కూటీ లు 25, బ్యాటరీ వీల్ చైర్లు 08. మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు 10, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో 01, హైబ్రిడ్ వీల్ చైర్లు 03, ల్యాప్ టాప్ లు 01. చేతి కర్రలు 13, వీల్ చైర్ల 03, చెవిటి యంత్రం - 01, ట్రై సైకిళ్ల03, స్మార్ట్ కేన్స్ 06.తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ / తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా ఉపకరణాలు మంజూరు చేస్తారని చెప్పారు. అర్హత గల దివ్యాంగులు వచ్చే నెల 5 వ తేదీ లోపు సైట్లో ధరఖాస్తులు చేసుకోవాలని సందేహాల నివృత్తి కోసం హెల్ప్ లైన్ నెంబర్ 155326 లో కానీ లేదా 9652311804 లో సంప్రదించగలరు అని సూచించారు.

# విద్యా వనరుల కేంద్రంను ప్రారంభించిన ఎంఈఓ

*టేకుమట్ల జూన్ 30 ప్రభాతవార్త :*



టేకుమట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెవిటి, మూగ, అంధ విద్యార్థుల కోసం విద్యా వనరుల కేంద్రం ప్రారంభించిన ఎంఈఓ సుధాకర్. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ మాట్లాడుతూ. చెవిటి, మూగ, అంధా విద్యార్థులు ఇతర వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థుల కోసం భవిత కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ భవిత కేంద్రంలో ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యను అందించబడుతుందని అన్నారు. మాటలు రాని విద్యార్థులకు స్పీచ్ తెరపి అంధ విద్యార్థుల బ్రెయిల్ లిపిలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఇట్టి తరగతి క్లాసులు ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు ఉంటుంది. ఈ అవకాశాన్ని మండల విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ చిక్కుల నరేష్, బండి రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకుమట్ల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ రామకృష్ణాపూర్, టేకుమట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి

## నైన్ పాక హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ

*చిట్యాల, జూన్ 30 ప్రభాతవార్త :*



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని మండలంలోని నైన్ పాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ ఊర్మిల అన్నారు. పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన బాగా నార వు రమేష్ పదవి విరమణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అధ్యక్షతన సోమవారం ఘనంగా జరిగింది. తొలుత ఉపాధ్యాయుడు రమేష్ ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, సన్మాన పత్రం తో పాటు మెమొంటోను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పదవి విరమణ పొందుతున్న రమేష్ సేవలను కొనియాడారు. అతని శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా రమేష్ ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన చేసి ఎంతోమంది విద్యార్థులను, ఆదర్శ విద్యార్థులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. పాఠశాలకు, విద్యార్థులకు చేసిన సేవలను గుర్తుచేస్తూ అభినందించారు. కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు పాము కుంట్ల తిరుపతయ్య, ఉపాధ్యాయులు సుధాకర్,ప్రణీత, పల్లవి, నవీన్ కుమార్, రాజయ్య, రఘు, ప్రసాద్, నాగరాజు, శ్రీనివాస్, కోటేశ్వర్, విజయవర్ధన్ రెడ్డి, రఘునాథ్, అనిల్ గవాస్కర్, శ్యాంసుందర్, సదానందం, విక్రముద్దీన్, హసీనా, రాజేష్, ఓదేలు, సిఆర్పిలు తిరుపతి, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఉద్యోగం చాలా శ్రమతో కూడుకున్నది

*భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త*



టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగం చేయడం అంటే చాలా శ్రమతో కూడుకున్నదని, ప్రతీ ఉద్యోగి సంస్థ యొక్క అభివృద్ధి కోసం విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన అంబాల సాంబయ్య గత 28 ఏళ్లుగా టీజీఎస్ఆర్టీసీలో బస్సు డ్రైవర్ విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఈరోజు భూపాలపల్లి లోని ఆర్టీసీ డిపోలో జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ముందుగా సాంబయ్య దంపతులకు ఎమ్మెల్యే పూలమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గణపురం మండలం కరకపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య గత 28 ఏళ్లుగా ఆర్టీసీలో బస్సు డ్రైవర్ గా పనిచేసి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు అధికారులు, తోటి ఉద్యోగుల మన్ననలను పొందారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, అయితే ఇన్ని రోజులు వారు ఎలాంటి సేవలందించారన్నది చాలా రోజుల పాటు గుర్తుంటుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో సుదీర్ఘకాలం పాటు చేయడం చాలా శ్రమతో కూడుకున్నదన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, డిపోలో పని చేసే ఇతర సిబ్బంది శారీరక శ్రమ అంతా ఇంతా కాదన్నారు. వీరంతా ప్రతి రోజు పని చేస్తేనే ఎన్నో వేల మంది తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుతారన్నారు. ఈరోజు పదవి విరమణ పొందుతున్న సాంబయ్య ఇన్ని రోజులు పాటు చాలా కష్టపడ్డారని, ఇక నుంచి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు ఉన్నారు.

# కే టి కే 6గని పై ఏఐటియూసి గేట్ మీటింగ్

*భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కే టి కే 6 గని పై సోమవారం ఏఐటియూసి పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రెటరీ కోరిమి రాజ్ కుమార్ పాల్గొని ఇటీవల జరిగినటువంటి స్ట్రక్చర్ కమిటీ సమావేశం గురించి కార్మిక సోదరులకు వివరించి తెలియజేయడం జరిగింది, సింగరేణి స్థితిగతులు కార్మిక సోదరులకు వివరించారు అలాగే వచ్చే నెల 9వ తేదీ నా జరుగుబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సోదరులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ సభ్యులు నూకల చంద్రమోళి, అడిషనల్ పిట్ సెక్రటరీ గోవర్ధన్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రాంబాబు, గణేష్, మరియు బాలాజీ, బ్రహ్మచారి, శ్రీనివాస్ ,చంద్రయ్య, వెంకటస్వామి, నవీన్, షిఫ్ట్ ఇన్చార్జీలు హనుమంతు, కనకయ్య, రాంబాబు, శ్రీధర్, శ్రీనివాస్, వీరు, మరియు మైన్స్ కమిటీ సభ్యులు సేఫ్టీ కమిటీ సభ్యులు ఏఐటియుసి కార్యకర్తలు కార్మిక సోదరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**



ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి తో కలసి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన లేదల్ల రమాదేవి మహబూబాబాద్ మండలం సింగారం గ్రామంలో ఉన్న తన తండ్రి పేరు మీద ఉన్న భూమి ఇతరుల పేరు మీదకు ఎలా మార్పిడి జరిగిందో ఏ విధమైన పత్రాలు సమర్పించారో తెలుపాలని సమాచారహక్కుచట్టం ధరఖాస్తు ద్వారా ప్రజావాణిలో కోరారు. తొర్రూరు మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన సరోజన తాను గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి ఇప్పుడు ప్రొహిబిటెడ్ భూమి అని చూపిస్తుందని దానిని సరిచేయగలరని కోరారు. ప్రజావాణిలో మొత్తం 148ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీసీఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ మధుసూదనరాజు, ఆయాశాఖల అధికారులు రాజయ్య, నర్సింహామూర్తి, శ్రీమన్నారాయణ, ప్రేమ్‌కుమార్, నర్సింహస్వామి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, సురేష్, మరియన్న, వెంకటేశ్వర్లు, దేశిరాం, రజిత, వీరన్న, సత్యనారాయణమూర్తి, శంకర్, పవన్‌కుమార్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## బిక్షపతి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**మరిపెడ,జూన్30,ప్రభాతవార్త:**



కామ్రేడ్ బిక్షపతి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వారి ఆశయ సాధనకై యువత పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో బిక్షపతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరేంకులు అధ్యక్షతన జరిగిన సంతాపసభలో ఆయన మాట్లాడుతూ గత 40ఏళ్లుగా బిక్షపతి సిపిఎం పార్టీకోసం ఆహోర్నిశలు కృషిచేశారన్నారు. మరిపెడ మండలంలో పార్టీ విస్తరణకై అనేక పోరాటాలు చేశారన్నారు. తన తుదిశ్వాస వరకు పార్టీకోసం పనిచేశారని చిరవకు తన శరీరం కూడా సమాజానికి ఉపయోగపడాలని మెడికల్ కాలేజికి డోనేట్ చేశారన్నారు. అనంతరం అంతిమయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలువాల వీరయ్య, రాజన్న, సూర్నపు సోమయ్య, రాజమౌళి, అశోక్, మధుసూదన్, గోవర్ధన్‌రెడ్డి, అబ్బయ్య, శ్రీనివాస్, వీరభద్రం, దశరథం, రఘు, రమేష్, మాణిక్యం, పెద్ద అయిలయ్య, రాజన్న, రాజశేకర్, రమేష్, లచ్చయ్య, వెంకన్న, వీరన్న, దుర్గయ్య, పురుషోత్తం, లాలయ్య, శ్రీనివాస్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెరువు కాల్వల మరామత్తు పనులను వెంటనే చేపట్టాలి

**-సిపిఐ(ఎం.ఎల్)జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

**బయ్యారం,జూన్30,ప్రభాతవార్త:**



బయ్యారం పెద్దచెరువు కాలువల మరామత్తుల విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్య దోరణితో వ్యవహరిస్తున్నారని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మండల కార్యదర్శి నంబూరి మధులు విమర్శించారు. సోమవారం మండలంలోని బయ్యారం పెద్దచెరువు కాలువలను రైతులతో కలసి కొట్టగడ్డ సమీపంలోని తునికికాల్వను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలకు గండ్లుపడి కాల్వలో పిచ్చిచెట్లు, గడ్డి పెరిగి నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. వర్షాలకు ముందే గండ్లు పూడ్చాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించారని, ఇప్పుడు వర్షాలు పడడంతో కాలువల్లో గడ్డి విపరీతంగా పెరిగి అడవిలా మారిందని అన్నారు. రైతులు, రైతు సంఘాల నాయకులు అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితంలేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా వెంటనే కాల్వలో కలుపుమందు పిచికారి చేయించి గండ్లు పూడ్చాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్, మే నెలల్లో ఉపాధిహామి పథకంలో కాల్వల పనులు చేసిఉంటే ఇలాంటి దుస్థితి ఏర్పడేది కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన చెయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నూతక్కి భూషణ్‌రావు, నాగేశ్వరరావు, మధుసూదన్‌రావు, రాజబాబు, రామకృష్ణ, బ్రహ్మానందం, రాజు, నర్సింహరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులకు పదవీవిరమణ

**చిన్నగూడూరు,జూన్30,ప్రభాతవార్త:**

చిన్నగూడూరు మండలంలో ఒకే రోజు మండల తహశీల్దారు మహబూబ్‌అలీ, మండల అభివృద్ధి అధికారి రామారావులు పదవీవిరమణ పొందారు. ఈ మేరకు సోమవారం పదవీ విరమణ సభలు నిర్వహించారు. తహశీల్దారు పదవీవిరమణ సభకు ఆర్డివో గణేష్ హాజరు కాగా, మండల అభివృద్ధి అధికారి పదవీవిరమణ సభకు జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తంలు హాజరై వారిని సన్మానించారు. అనంతరం వారి సేవలను గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, వల్లూరి కృష్ణారెడ్డి, ఆయా మండలాల తహశీల్దారు, పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.




## త్రాగునీరు ఇలా.. త్రాగేదెలా

**-త్రాగునీటి బావిలో పెరుకపోయిన పాకురును తొలగించాలి**

**-వీరారం గ్రామ యువకుల డిమాండ్**

**-సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదంటూ ఆరోపణ**

**మరిపెడ,జూన్30,ప్రభాతవార్త:**



గత కొంతకాలంగా త్రాగునీటి బావిలో అట్టలు, అట్టలుగా పాకురు పెరుకపోయిన ఏ అధికారి పట్టించుకోవడంలేదని, తక్షణమే బావిలో పాకురున తొలగించి గ్రామస్థులకు సురక్షితమైన నీటిని అందించాలని మండలంలోని వీరారం గ్రామానికి చెందిన పలువురు యువకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వీరారం గ్రామశివారు రక్షిత బావిలో నీరు కనిపించకుండా పాకురు పెరుకపోయినా అధికారులు పట్టించుకోవడంలేదని వారు విలేఖరులకు చూపారు. ఈ సందర్భంగా యువకులు మామిడాల మునేష్, బయ మల్లయ్య, కుశ నాగరాజులు మాట్లాడుతూ వీరారం గ్రామ ప్రజలందరికి ఈ బావి నుండే నీరు సరఫరా అవుతుందని బావిలో పెరుకపోయిన పాకురుతో కూడిన నీటిని త్రాగడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బావిలో చెత్తచెదారంతో పాటు పెరుకపోయిన పాకురు ఉండడంతో సీజనల్ వ్యాదులు సొకే ప్రమాదం ఉందని ఈ విషయాన్ని పలుమార్లు గ్రామ ప్రత్యేక అధికారిణికి, కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా వారు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే రక్షిత మంచినీటి బావిలోని చెత్త,చెదారంతో పాటు పాకురును తొలగించి గ్రామస్థులకు సురక్షితమైన నీటిని సరఫరా చేయాలని కోరారు.

## నేర ప్రవృత్తి మార్చుకోకపోతే కఠిన చర్యలు

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

**మహబూబాబాద్ టౌన్,జూన్30,ప్రభాతవార్త:**



నేర ప్రవృత్తిని మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్స్ కలిగిన పలువురు నిందితులకు సిఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుఅలవాట్లకు స్వస్తిచెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎవరైనా తమ ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే వారిపై పీడియాక్టు నమోదు చేస్తామన్నారు. అనుమానితుల కదలికలను పోలీస్‌శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతుందని జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. ఎస్సైలు శివ, విజయ్‌కుమార్, సూరయ్యలు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

**-మున్సిపల్ కమిషనర్ విజయానంద్**

**మరిపెడ,జూన్30,ప్రభాతవార్త:**



మరిపెడ మున్సిపాలిటి ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కమిషనర్ రామడుగు విజయానంద్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సకాలంలో ఇంటి, నల్ల, వృత్తి, వ్యాపార లైసెన్స్ ఫీజులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. మున్సిపాలిటి అధికారుల అనుమతి లేకుండా నూతన గృహాలు నిర్మించరాదన్నారు. ఎవరైనా అక్రమంగా నల్లాలు ఏర్పాటు చేసుకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తడి,పొడి చెత్తను వేరువేరుగా మున్సిపాలిటి చెత్త వాహనాల్లో వేయాలని తద్వారా వ్యాదులు ప్రబలకుండా ఉంటాయన్నారు. వారి వెంట హెల్త్ సూపర్‌వైజర్ వీరన్న, సిబ్బంది ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ అరెస్ట్ హేయమైన చర్య

**బయ్యారం,జూన్30,ప్రభాతవార్త:**



మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ అరెస్ట్ హేయమైన చర్య అని బిఆర్ఎస్ బయ్యారం మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ జిల్లాపార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపు మేరకు పుసుగూడెం పంప్‌హౌజ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి పిండప్రదానం చేసే కార్యక్రమాన్ని మద్యలో అడ్డుకొని మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్‌ను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

*నరసింహుల పేట... జూన్ 30 ప్రభాతవార్త...*



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలో జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు అన్న వర్జల సూర్య ప్రకాష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## సాగులో మేలుకోలు పాటిస్తే అధిక దిగుబడులు

*నర్సింహులపేట.. జూన్ 30 ప్రభాతవార్త*



వ్యవసాయ సాగులో రైతులు మేలుకోలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు.సోమవారం మండలంలోని బక్క తండ బాసు తండా జయపురం గ్రామాలలో వరి నారుమల్లను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి నారు మడి దశలో రైతులు విత్తనాలు ఎన్నుకునేటప్పుడు మంచి నాణ్యతమైన ఎన్నుకోవాలని ముఖ్యంగా నారుమడిలో కాండం తొలిచే పురుగు నివారణకు ఎస్ పెట్ లేదా క్లోరో ఫైర్ పాస్ త్రీజీ గులకలు చల్లడం ద్వారా పురుగు నియంత్రణ జరుగుతుందని ఆయన రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు శీను లక్ష్మారెడ్డి వెంకన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

*తొర్రూరు జూన్ 30 ప్రభాతవార్త*




తెలంగాణ రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కామ్రేడ్ సికె సైదులు తెలిపారు జిల్లా అధ్యక్షుడిగా కామ్రేడ్ సైదులు, కార్యదర్శిగా కామ్రేడ్ మొగులగాని జనార్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా పివోడబ్ల్యూ మహిళా సంఘం అధ్యక్షులుగా టి రాణి, కార్యదర్శిగా రమలను, సంఘం సభ్యులుగా ఈసం వెంకన్న, బక్కన్న యాకన్న. లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ నాకు సహకరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు నాపై నమ్మకంతో కార్యదర్శి పదవి ఇచ్చినందుకు సంఘం తరఫున నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు

## ఉద్యోగ విరమణ కార్మికునికి ఐఎన్టియుసి సన్మానం

*భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1 ఇంక్లైన్ ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య ఆధ్వర్యంలో ధముక అంజయ్య సపోర్ట్ మెన్ గా 34 సంవత్సరాలు సింగరేణి సంస్థ కి సేవలు చేసి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనా ఐ ఎన్ టి యు సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి మరియు వారి మిత్ర బృందం తో కలిసి వారికి ఘనంగా సన్మానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ నాయకులు కుడుదుల రాయమల్లు, బాలరాజు, కేటీకే1 ఇంక్లైన్ సేఫ్టీ కమిటీ నాయకులు బుర్ర వెంకన్న, ఎండి. యూనస్, కేటీకే 1 ఇంక్లైన్ టెంపుల్ కమిటీ చైర్మన్ చెట్టి శ్రవణ్, మైన్స్ కమిటీ నాయకులు రఘునాథ్ రెడ్డి, కె. కుమార్, జి. సమ్మయ్య, ప్రియాంక, నాగరాజు, ఐ ఎన్ టి యు సి నాయకులు రవికుమార్, దుర్గం రవి, అసరి శ్రీనివాస్.. యూత్ వింగ్ నాయకులు కుసుమ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## సేవా తరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు వస్తువుల పంపిణీ

*తొర్రూరు జూన్ 30 ప్రభాతవార్త*



లైన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరణి ఆధ్వర్యంలో అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి అధ్యక్షతన 20242025 లయ నిస్టిక్ చివరి రోజు అయిన సందర్భంగా సోమవారం 3 కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా తొర్రూరు పట్టణంలోని స్నేహ నివాస్ ఆశ్రమంలో విద్యార్థినీలకు సానిటరీ ప్యాడ్స్, బొమ్మకల్ ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.10 వేల రూపాయల విలువచేసే షూస్,కిస్టు తండా ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులను అందజేశారు. సిడబ్ల్యూసి చైర్ పర్సన్ డిసి డాక్టర్ ఎస్. నాగవాణి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సేవా తరుణి ఆధ్వర్యంలో చేయూత అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరుపతి రెడ్డి ,ఉపాధ్యాయులు అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి ,వేణుమాధవ్, రాధిక, స్నేహ నివాస్ ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఫైవ్ గనిలో సోమవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి కంపేటి.రాజయ్య దేశవ్యాప్త సమ్మె ప్రచారంలో భాగంగా కార్మికులను కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన నిర్ణయం మేరకు జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బొగ్గు గని కార్మికులు కూడా పాల్గొని విజయవంతం చేయాలన్న నిర్ణయం మేరకు కోల్ ఇండియా తో పాటు సింగరేణిలోనూ కార్మికులందరూ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, లేబర్ కోడుల వలన జరుగు నష్టాన్ని వివరించే బుక్ లేటును కార్మికుల ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. బిజెపి మోడి ప్రభుత్వం కోవిడ్ ను అడ్డుపెట్టుకొని కార్మికులు ప్రజలెవలు బయటకు రాని సమయంలో పార్లమెంటులో దొంగ చాటుగా కార్మికులకు చట్ట బద్ధంగా ఉన్న హక్కులను తీసివేసి చట్టబద్ధతలేని 4 లేబర్ కోడులను తీసుకువచ్చి ఆమోదం చేసుకున్నారని వాటిని అమలులోకి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పనిగంటలను పెంచి కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సంఘాల మధ్య ఉన్న సిద్ధాంతాలను పక్కనపెట్టి కార్మికుల కోసం చట్టబద్ధమైన హక్కులను కాపాడుట కోసము అందరము ఏకమై జులై 9న సమ్మె చేయాలని నిర్ణయించినందున కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే విజయవంతం చేయాలని మరియు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆ రోజున ధర్నాలు నిరసన ర్యాలీలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సేవల్లో జయశంకర్ ఫౌండేషన్

*భూపాలపల్లి, జూన్ 30, ప్రభాతవార్త*

భూపాలపల్లి 1వ వార్డ్ సెగ్గంపల్లి గ్రామానికి చెందిన జోగుల రాములు గారి ఇల్లు గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి పై కప్పు పెంకులు జారి సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలో వారి ఇల్లు కురవడం వల్ల చిన్నపిల్లలతో వారి నిరుపేద కుటుంబం చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ గమనించిన బామండ్లపల్లి అశోక్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతికి తెలిజేయడం జరిగింది, ఆ విషయాన్ని గమనించిన చైర్మన్ అయిలి మారుతి గారు వెంటనే స్పందించి వారికి కావలసిన నిత్యావసర సరుకులు, ఇంటి పై కప్పడానికి కవర్, పిల్లలకు బట్టలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో బామాండ్లపల్లి అశోక్ గారు పాల్గొని ఆ నిరుపేద కుటుంబానికి తన వంతుగా 2000/ రూపాయలు వారికీ ఆర్థిక సహాయంగా అయిలీ మారుతి చేతుల మీదగా ఆ కుటుంబానికి అందించడం జరిగింది... వీరు చేసే ఆ సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులు ఏడుస్తూ, మరియు ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో ఎన్నో చెయ్యాలని, పేదప్రజలకు అండగా నిలవాలని కోరారు.

# తొర్రూరు వార్త

## టిఎంజేప నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

*నెల్లికుదురు,జూన్ 30, ప్రభాతవార్త*



టిఎంజేఏ( తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్) నూతన జిల్లా కార్యవర్గం సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ద్వీతీయ వార్షికొత్స వంలో జిల్లా కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు.జిల్లా అద్యక్షునిగా చందా శ్రీనివాస్( మహబాద్),ప్రధాన కార్యదర్శిగా బేతుమల్ల సహదేవ్ (కురవి),గౌరవ అద్యక్షులుగా బొడ్డు అశోక్ (నెల్లికుదురు),ఉపాద్యక్షులుగా గాజుల రవి (కేసముద్రం),గండమల్ల రోశయ్య (కురవి),అనపర్తి వీరన్న (దంతాలపల్లి)బేతుమల్ల అశోక్ (నర్సి ంహులపేట) సహాయ కార్యదర్శులుగా బండ జయరాజ్ కుమార్ (మహబాద్),మెర్గు సంజీవ (మరిపెడ),కోశాధికారిగా చంద అనీల్(నెల్లికుదురు),అధికార ప్రతినిధిగా దార్ల బాస్కర్ (ఇనుగుర్తి),ప్రచార కార్యదర్శులుగా కొప్పుల శ్రీనివాస్(కురవి),చదల యాకాంతం (నెల్లికుదురు),సలహాదారులుగా గుటగట్లు దాసు (దంతాలపల్లి),పల్లె యాకాంతం ( తొర్రూరు),చిలువేరు ఉపేందర్ (నర్సి ంహులపేట)లతోపాటు పలువుర్ని ఎన్నుకున్నారు.

## నేడు ఎల్ఎచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

*నెల్లికుదురు,జూన్ 30, ప్రభాతవార్త*



నేడు మండల కేంద్రంలో లంబాడ హక్కుల పోరాట సమితీ (ఎల్ఎచ్పిఎస్) ఆవిర్భావ దినోత్స వంను నిర్వహించనున్నట్లు ఎల్ఎచ్పిఎస్ మండల అద్యక్షులు జాటోతు వీరన్ననాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ...ఎల్ఎచ్పిఎస్ జెండావిష్కరణ కార్యక్రమంనకు ఎల్ఎచ్పిఎస్ రాష్ట్రనాయకులు విచ్చేయుచున్నందున ఉదయం 8.30గంటలకు నిర్వహించే ఎల్ఎచ్పిఎస్ ఉద్యోగులు, నాయకులు, కార్మీక,కర్షక లంబాడ సహోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పలువురు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

*నర్సింహులపేట... జూన్ 30 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్ రజక అన్నారు. సోమవారం మండలంలోని కౌసల్య దేవి పెల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు ఇప్పటికే ఇచ్చిన హామీలు భాగంగా ఇప్పటికే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగుల కల్పన నిరుద్యోగులకు రాజీవ యువ కిరణాలు సబ్ సబ్సిడీపై గ్యాస్ 200 యూనిట్ల ఉచిత కరెంట్ రైతు భరోసా రైతులు పండించిన సన్న రకానికి బోనస్ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఈ విధంగా ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో హామీలు అమలు పరిచి ప్రజల మన్నన పొందడం జరిగిందన్నారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షే పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సబ్‌సెంటర్‌ను సందర్శించిన డిఎంహెచ్ఓ



*గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడూరులో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంగా నిర్వహిస్తున్న సబ్‌సెంటర్‌న్ జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను పరిశీలించారు. ఉపకేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌హెచ్‌పి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉపకేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వారికి తగిన అవగాహన కలిగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం సిబ్బంది కూడా ఈ సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆశ్రమపాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలను ప్రసవం కొరకు జిల్లా ఆసుపత్రికి తరలించాలని, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉంటే వారిని ముందే ఆసుపత్రికి పంపించాలని ఆదేశించారు. పిహెచ్‌సి వైద్యాధికారి యమునకు పలు సూచనలు జారీ చేసారు. ఈ సందర్శనలో జిల్లా డిప్యూటీ మాస్‌మీడియా అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.




## 'శ్రీకృష్ణ పరమాత్ముడే జగద్గురువు

*గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త*

అవతార పురుషుడు, ఏకైక ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణ పరమాత్ముడిని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపౌర్ణమి రోజు ఆయనకే పూజలు చేయాలని ఇందూ జ్ఞాన వేదిక జిల్లా కమిటి అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, గోవిందాపురం గ్రామాల్లో సోమవారం త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్దాంత భగవద్గీత గ్రంథ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ జూలై 10న గురుపౌర్ణమి పండుగ సందర్భంగా ఆది మధ్యాంతరహితుడైన పరమాత్ముడు శ్రీకృష్ణుడిని పూజించాలన్నారు. శ్రీకృష్ణుడినే జగద్గురువుగా ఎందుకు పూజించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞానవేదిక ప్రతినిధులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

*కేసముద్రం, జూన్ 30, ప్రభాతవార్త*



మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల మండల ఫోరం అధ్యక్షుడు చాగంటి కిషన్ కోరారు. ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సోమవారం ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ కారులను ఆదుకోవడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా మలిదశ ఉద్యమకారులకు ఇంటి స్థలం, డబల్‌బెడ్‌రూం ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆత్మబలిదానాలకు పాల్పడ్డ వారి కుటుంబాలకు ఆర్థికసాయమందించడంతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా హామీలు నె ర వే ర్చ క పో వ డ ం భాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే దశ లవారీ ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మోడెం రవీందర్, దండు శ్రీనివాస్, బాలమోహన్, వెంకటయ్య, చిట్యాల వీరన్న, గాండ్ల మాలెందర్, వంగాల అశోక్, జనిగల పరమేష్, వేం వెంకట్‌రెడ్డి, కీర్ది సమ్మయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడలకు ఏపూరు విద్యార్థి

*గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త*



స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కొరకు చేపడుతున్న ఎంపిక ప్రక్రియలో మండలంలోని ఏపూరు గ్రామ పాఠశాలకు చెందిన విద్యార్థి బానోతు భగత్‌సింగ్‌రాం ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈమేరకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సమాచారమిచ్చినట్లు తెలిపారు. ఇటీవల మహబూబాబాద్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభను ప్రదర్శించిన ఈ విద్యార్థి మంగళవారం హైదరాబాద్ హకీంపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

## పోగొట్టుకున్న సర్టిఫికెట్లను అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

*జూన్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:శనివారం మధ్యాహ్నం పరకాల కు చెందిన కొయ్యడ శశాంత్ అనే వ్యక్తి తన ఎస్ ఎస్ సి ఒరిజినల్, ఇంటర్మీడియట్ ఒరిజినల్, క్యాస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్లను హనుమకొండ బస్టాండ్ లో తను కూర్చున్న సీట్లో మర్చిపోయి వదిలి వెళ్లిపోవడంతో బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ సెక్యూరిటీ గార్డ్ అడ్డూరి రాజు గమనించి వెంటనే ఆ సర్టిఫికెట్లను ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసాని రవికి అప్పగించగా బాసాని రవి ఫైల్స్ చెక్ చేసి దానిలో ఉన్న ఫోన్ ఆధారంగా ఆ వ్యక్తికి ఫోన్ చేసి వెంటనే ఆధార్ కార్డు పట్టుకొని వచ్చి సర్టిఫికెట్లు తీసుకొని వెళ్ళమనగా సోమవారం ఉదయం సంబంధిత వ్యక్తి యొక్క తల్లి వచ్చి సర్టిఫికెట్లు అడుగగా వెంటనే స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్ సమక్షంలో వారి ఆధార్ సర్టిఫికెట్ ఆధారంగా సంబంధిత వ్యక్తి ఒక తల్లికి అప్పజెప్పడం జరిగింది అని హెడ్ కానిస్టేబుల్ బాసాని రవి స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్ తో పాటు ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసని రవి, సెక్యూరిటీ గార్డ్ అడ్డూరి రాజు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి

*జూన్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా సీనియర్ న్యాయవాది ఎడవల్లి సత్యనారా యణరెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు హనుమకొండ జిల్లాలోని భూసంస్కరణల ప్రత్యేక కోర్టు మరియు మొదటి అదనపు జిల్లా కోర్టులో ప్రభుత్వం తరఫున సివిల్ కేసులను వాదిస్తారని పేర్కొన్నారు. ఈ బాధ్యతల్లో వీరు మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారన్నారు. హనుమకొండ పట్టణానికి చెందిన న్యాయవాది సత్యనారాయణ రెడ్డి గత 35 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. జిల్లాలోని సీనియర్ క్రిమినల్ లాయర్ అర్శనపల్లి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా తన వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యనారాయణ రెడ్డి గతంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాను నాలుగవ అదనపు ఫాస్ట్ ట్రాక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాను తన సేవలు అందించారు. తన నియామకానికి సహకరించిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో అంకితభావంతో పని చేస్తున్న నా సేవలను గుర్తించి, నన్ను గౌరవించి నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రత్యేక ప్రభుత్వ ప్లీడర్ పదవిని సవ్యంగా నిర్వహించి ప్రభుత్వం తరపున వాదించి కేసుల పరిష్కారంలో చిత్తశుద్ధితో పని చేస్తానాని తెలిపారు.

## బ్యాంకు లావాదేవీలకు అంతరాయం

*గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త*

స్థానిక యూనియన్ బ్యాంకులో సోమవారం ఉదయం బ్యాంకు లావాదేవీలకు అంతరాయం ఏర్పడడంతో ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. బ్యాంకు లావాదేవీల నిర్వహణకు సంబంధించిన ఇంటర్‌నెట్ సేవలు నిలిచిపోవడంతో ఈ ఇబ్బంది ఏర్పడినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం భోజన విరామం తర్వాత నెట్ అందుబాటులోకి రావడంతో లావాదేవీలు యదావిధిగా కొనసాగించారు. అప్పటి వరకు బ్యాంకు గేటు మూసి ఉంచారు. ఇటీవలి కొద్ది రోజులుగా సహజంగానే ప్రతి నిత్యం బ్యాంకులో రద్దీ పెరిగిపోగా రెండు రోజుల సెలవుల తర్వాత సోమవారం బ్యాంకు పనుల కోసం ఖాతాదారులు పెద్ద సంఖ్యలోనే వచ్చారు. కాగా ఇంటర్‌నెట్ లేక కొన్ని గంటలపాటు లావాదేవీలు లేకపోవడంతో ఖాతాదారులు తమ బ్యాంకు అవసరాల కోసం కొంత ఇబ్బంది పడ్డారు. ఇదిలా ఉండగా వర్షానికి బ్యాంకు భవనం శ్లాబ్ లీకేజి కావడం వల్ల సిబ్బంది కొంత ఇబ్బంది పడ్డారు. శ్లాబు లీకేజి వాటర్ కంప్యూటర్ల మీద పడుతుండడంతో అవి తడవకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకున్నారు. రెండు రోజులుగా శ్లాబ్ మరమ్మతులు కొనసాగుతున్న క్రమంలో సోమవారం ఈ ఇబ్బంది ఏర్పడినట్లు అధికారులు తెలిపారు.

## ఎస్సీ కాలనీకి నీరు రాకుండా చర్యలు చేపట్టాలి

*.శాయంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం మైలారం గ్రామంలోని పెద్ద చెరువు కట్ట మరమ్మత్తు పనులు చేయడం వల్ల చెరువు విస్తీర్ణం తగ్గి ఎస్సీ కాలనీలోకి నీరు చేరి ముంపుకు గురవుతున్నా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ బహుజన సంక్షేమ సంఘం బిఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైలారం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అరకిల్ల దేవయ్య మాట్లాడుతూ కట్ట మరమ్మత్తు పనులు చేపట్టడంతో పెద్ద చెరువు విస్తీర్ణం తగ్గి ఎస్సీ కాలనీ ముంపుకు గురయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో పలుమార్లు ఎస్సీ కాలనీ ముంపుకు గురైందని దీని మూలంగా ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు, బియ్యం నీట మునిగిపోవడం వల్ల ఆర్థికంగా నష్టపోయి,ఎస్సీ కాలనీ ప్రజలు ఎగువ ప్రాంతాలకు వెళ్లి తల దాచుకోవడం జరుగుతుందన్నారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఏ అధికారి కూడా ప ట్టిం చు కో వ డ ం లే ద ని అన్నారు. మైలారం పెద్ద చెరువు మరమ్మత్తు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అరికిళ్ల దేవయ్య కోరారు. మరమ్మతు పనులను ఆసరా చేసుకుని చెరువులో 5 మీటర్ల పొడవు మట్టి తీసుకొని రైతులు తమ భూమిలో చదును చేసుకున్నారని, ఇలా చేయడం మూలంగా మా ఎస్సీ కాలనీ వాసులకు ప్రమాదం పొంచి ఉందని, దోమలు ఈగలతో సహవాసం చేయాల్సి వస్తుందని తాసిల్దార్ కల్వల సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్,హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారేపల్లి విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

*కేసముద్రం, జూన్ 30, ప్రభాతవార్త*

మండలంలోని కొత్తూరు గ్రామవాసి బండారి లవకుమార్‌కు చెందిన పాడి గేదె విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. మేత కొరకని వెళ్లిన పాడిగేదె కొత్తూరు సమీపంలోని చెట్టుకుంట చెరువు వెనక వైపు ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు భాధితుడు లవకుమార్ తెలిపాడు. మేతకని వెళ్లిన గేదె తిరిగి రాకపోవడంతో పరిసర ప్రాంతాల్లో గాలించగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మృతి చెంది పడి ఉందని, దాని విలువ రూ.90వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసాడు.



# పక్కాగా ప్రభుత్వ పథకాల అమలు

**- అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరేంత వరకు అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు.సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ప్రజల నుండి కలెక్టర్ 59వినతులను స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖ వారికి అందజేస్తూ త్వరితగతిన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాలపై అన్నిశాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయి లబ్ధిదారులకు నగదు జమఅయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ముగిసేంత వరకు పర్యవేక్షణ నిరంతర ప్రక్రియ జరగాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాత్రమే ఇసుక ఉచితంగా రవాణా జరిగేలా తహసీల్దార్‌లు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. ఫీవర్ సర్వేను ప్రారంభించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డీఎంహెచ్ఓ, మున్సిపల్ కమిషనర్ సమన్వయంగా పనిచేయాలన్నారు.జిల్లాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, జిల్లాలో టీబీ ఉన్న వారిని గుర్తించాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి భూ భారతి పోర్టల్‌లో నమోదుచేసి త్వరగా విచారణ చేయాలన్నారు. మన జిల్లా మననీరులో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారి పరిధిలోగల మండల, గ్రామస్థాయిలోని అన్ని కార్యాలయాల్లో తక్కువఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించాలన్నారు.జులై 15లోగా 5వేల నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించే విధానం పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు.అనంతరం కలెక్టరేట్లో మన జిల్లా మన నీరులో భాగంగా తక్కువ ఖర్చుతో మొట్టమొదటిగా నిర్మించిన ఇంకుడుగుంతను అన్నిశాఖల అధికారులకు చూపించి నిర్మాణ తీరును, ప్రాధాన్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్డీవోలు, డిఆర్‌డిఏ పీడీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మహబూబాబాద్ ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలుసుకొన్నాం చదువులమ్మ తల్లి నీడలో అంటూ.....33 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక్క దగ్గర కలుసుకొన్నారు 1992... సంవత్సరం లో 10 వ తరగతి... అరవింద విద్యాలయంలో!! చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీ!!య సమ్మేళనం!! మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ పూర్వ విద్యార్థులు చిన్న నాటి స్కూల్ డ్రెస్ లతో 50 మంది పాల్గొని తమ చిన్ననాటి!!జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఉత్సాహంగా నృత్యాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఉద్యోగ, వ్యాపారారీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఇతరదేశాల నుంచి ఐర్లాండ్, లండన్,అమెరికా బహ్రెయిన్ నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పై కలుసుకొని ఒకరినొకరు గుర్తు చేసుకొని ఆలింగనం చేసుకొని తన్మయత్వంలో మునిగి తేలి భావోద్వేగబరితంగా గడిపీ తమ స్నేహాన్ని ఆత్మీయతను చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు ఆటపాటలు అందరిని అలరించాయి. పాఠశాలలో విద్యాబోధన చేసిన ఆ నాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయులు...చంద్ర దేవ్,కుమార స్వామి, సలీం,కుమార్ నాగేశ్వర్ రావు శ్రీరామరావు ఫజల్ లక్ష్మి నారాయ. మహ్మద్ వీరాస్వామి ఇతర దేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు తో పాటు ఇతర ప్రాంతాలలో సెటిల్ అయినా.. ఓం ప్రకాష్, ప్రమోద్, కటికరెడ్డి ఆదిత్య, మీనా. దర్మేందర్..రాజు శివరాం.. శ్రీను. నవీన్.. జంగా... ఉష శ్రీ.. కృష్ణ వేణి స్వామి నిరంజన్ సౌజన్య లు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 దరఖాస్తులు అందాయనీ, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు వ్యక్తపరిచిన సమస్యలను సున్నితంగా తీసుకుని, పెండింగ్‌లో ఉంచకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన దరఖాస్తుల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకొని తక్షణ నివేదికలు పంపించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై దరఖాస్తు దారులకు సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను తెలియచేయాలని ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు పరిష్కరించడమేనని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన తనుశ్రీ

నడికూడ, జూన్ 30,ప్రభాతవార్త:



నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని గూడూరు తనుశ్రీ రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు జరగనున్న ఎంపికకు హనుమకొండ జిల్లా స్థాయి నుండి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. వచ్చే నెల రెండవ తారీకు హైదరాబాదులోని హకీంపేట్ పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన గూడూరు తనుశ్రీ నీ మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మరియు ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్ అభినందించారు.

## ఉద్యోగ విరమణ జీవితంలో చాలా కీలక ఘట్టం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :

ఖాజా మోహినుద్దీన్ 37 సంవత్సరాలు రెవెన్యూ శాఖలో నిర్విరామ సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టరేట్ లో పరిపాలన అధికారి విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖాజా మోహినుద్దీన్ ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ సూచించారు. 37 సంవత్సరాలు సుదీర్ఘ కాలం ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. ఉద్యోగి జీవితంలో చేసిన మంచి పనులు ప్రజల మనసులో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఏఓ కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఏఓ ఖాజా మొహీనుద్దీన్ 1988లో జూనియర్ అసిస్టెంట్ గా విధులలో చేరి, అంచెలంచెలుగా పదోన్నతులు పొంది పరిపాలన అదికారిగా ( తహసీల్దార్ క్యాడర్) లో పదవీ విరమణ చేసినట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో సామరస్యంగా వ్యవహరించాలని, అలా చేయడం వల్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్డీసీ వైవి రమేష్, జిల్లా అధికారులు, తహసిల్దారులు, డిటిలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## బాధితుల సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం వద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



అనేక రకాల సమస్యల తో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 26 మంది పిర్యాదుదారులతో ఎస్పీ కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నడవడానికి ఇబ్బంది పడుతున్న ఫిజికల్లి ఛాలెంజ్ పర్సన్ దగ్గరకు స్వయంగా వెళ్ళి ఆయన సమస్య తెలుసుకున్నారు.సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజాదివాస్ లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు, పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ఆధార్ మార్పు కుఇబ్బందులు

ఎల్కతుర్తి జూన్ 30 ప్రభాతవార్త:

ఆధార్ కార్డు లోని మార్పుల కోసం ఇబ్బంది పడుతున్న బాధితుల వైనం ఇది. మండల పరిధిలోని దామర గ్రామానికి చెందిన అలకుంట రమేష్ సతీమణి కి ఆధార్ కార్డులో పుట్టింటి చెందిన ఇంటి పేరుతో మక్కల లత గా ఉండడం చేత భర్త ఇంటి పేరుతో అలకుంట లత గా ఆధార్ కార్డులో మార్పు కోసం మండల జిల్లా పరిధి కార్యాలయాల తో పాటు ఆధార్ సెంటర్ల తిరిగిన మార్పు చేయకపోవడంతో కొత్త రేషన్ కార్డు మంజూరు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు రాక ఇబ్బందులు ఎదుర్కొనగా, తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల మంజూరులోకొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి ఆశలు రేకెత్తించగా కానీ దేవుడు వరమిచ్చిన పూజారి ప్రసాదం ఇవ్వకపోవడం గా సామెతగా మారిందని బాధితులుఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డులో ఇంటిపేరు మార్పు చేయకపోవడంతోజిల్లా అధికారులు మండల అధికారులు స్పందించి ఆధార్ కార్డులో ఇంటిపేర్లు మార్చి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నారు.

# ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

*శాయంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)*

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వరంగల్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శాంతియుత దీక్షలు (టియూఎఫ్) మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వీటితో పాటు రాజు యువ వికాసం పథకాలకు అర్హులుగా ఎంపిక చేయాలన్నారు. .. ఉద్యమకారుల శాంతియుత దీక్షకి పలువురు ఖిఖిసంఘీభావంఖిఖి. మండల కేంద్రంలో ఉద్యమకారులు చేపట్టిన శాంతియుత దీక్షకు మాజీ జడ్పిటిసి వంగల నారాయణరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నంపల్లి పాపన్న, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య, సిపిఎం జిల్లా నాయకులు అంకెశ్వరపు ఐలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు అరికిళ్ల దేవయ్య, దామర కొండ కొమురయ్య,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రతాప్ సేన రెడ్డి లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ మండల నాయకులు చల్లా శ్రీనివాసరెడ్డి, నరసింహరాములు, ఎండి రఫీ, గంట శ్యాంసుందర్ రెడ్డి, రాజమహమ్మద్, మదర్ సాహెబ్, కానుగుల నాగరాజు, నరహరిశెట్టి రామకృష్ణ, గిద్దెమారి సురేష్, తుమ్మ ప్రభాకర్, మామూలు రాజన్న, మారపల్లి సదానందం, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రెస్ మీట్క్రీడాకారులకు ఆర్థిక సహాయం

*జూన్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:సోమవారం వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సమావేశం వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. వరంగల్ క్రీడాకారులకు నాణ్యమైన తర్ఫీదుతో పాటు రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం తెలియజేసింది. అంతేకాక క్రీడాకారులకు క్రీడ సామాగ్రి, క్రీడా దుస్తులు అందజేయడం జరుగుతుందని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులకు పారిషోతికం అందజేయపడుతుందని అన్నారు. అక్టోబర్ లో రాష్ట్రస్థాయి పోటీలు వరంగల్ లో నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ గిరిష్మా ఎండి, ఎడ్ల సురేందర్ పిడి, అసోసియేషన్ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, అధ్యక్షుడు దివ్యజ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను ఎమ్మెల్యే నాయిని ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ ప్లీడర్లు

*జూన్ 30, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*



: హనుమకొండ జిల్లాకు జిల్లా భూసంస్కరణల ప్రత్యేక కోర్టు కమ్ మొదటి అదనపు జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా నియామకమైన ఎడవెల్లి సత్యనారాయణ, హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్లీడర్ కె నర్సింహారావు, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కమ్ లేబర్ కోర్టు అదనపు ప్రభుత్వ ప్లీడర్ నూకల వెంకటరమణారెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించారు. అలాగే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించారు. ఆయనతో పాటు న్యాయవాదులు చింత నిఖిల్ కుమార్, సాయిని నరేందర్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా నియమితులైన సత్యనారాయణ రెడ్డికి హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్లీడర్ కె నర్సింహారావు, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పులి సత్యనారాయణ, కొత్త రవికుమార్, వరంగల్ బార్ అధ్యక్ష, కార్యదర్శులు వలస సుధీర్ కుమార్, రమాకాంత్, సీనియర్ న్యాయవాదులు గుడిమల్ల రవికుమార్, ముద్దసాని సహోదర్ రెడ్డి, వై శ్యామ్ సుందర్ రెడ్డి, మంగినపల్లి సదాశివుడు, బి వి శ్రీపతిరావు, సారంపెల్లి మధుసూదన్ రెడ్డి, సి హెచ్ రవీందర్ రెడ్డి, మహమూద్, జి విద్యాసాగర్ రెడ్డి, చిల్ల రాజేంద్రప్రసాద్, నబీ, తీగల జీవన్ కుమార్, అంబరీష్ రావు, వేముగంటి బాలకిషన్ రావు, బత్తిని రమేష్ గౌడ్, రమణమూర్తి, బోయినపల్లి సోమేశ్వర్ రావు, టి రవీందర్ రావు, లడె రమేష్, నోముల నరేందర్, దయాన్ శ్రీనివాస్, పోతరాజు రవి, జి మురళీ కృష్ణ, కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు తొగరు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట రాజ్ కుమార్, శేఖర్ రావు, ముధుసర్, కూనూరు రంజిత్ గౌడ్, ఐ ఎల్ పి ఎ నాయకులు సాయిని నరేందర్, సురేందర్ గౌడ్, ముచ్చు రాజేందర్, శ్రీనివాస్, బండి మొగిలి, అనిల్ కుమార్, ఎగ్గడి సుందర్ రామ్, నూనావత్ రమేష్, మంద విజేందర్ బార్ అసోసియేషన్ నాయకులు చింత నిఖిల్ కుమార్, అంబేద్కర్, చింత సాంబశివరావు, సి మల్లేష్, న్యాయవాదులు వలబోజు కేశవ్, పరమాత్మ, రాహుల్, ఇజ్జగిరి చంద్ర శేఖర్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, రాచకొండ ప్రవీణ్ కుమార్, బొమ్మ నాగరాజు, భవాని ప్రసాద్, జె జె స్వామి, గంధం శివ, గురిమిల్ల రాజు, గోపికరాణి జన్ను పద్మ, ఆరేపెల్లి త్రివేణి, అడ్లూరి పద్మ, జన్ను ప్రభాకర్, మిరియాల వేణు పటేల్, వలిఉల్లా ఖాద్రీ, మాజీ కార్పొరేటర్ అబూబకర్ తదితరులు అభినందనలు తెలిపారు.

# గుడుంబా స్వాధీనం... మహిళపై కేసు నమోదు.

*శాయంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)*

గుడుంబా అమ్ముతున్న మహిళపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై జక్కుల పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన మేరగుత్తుల లక్ష్మి ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నదని నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా గుడుంబా అమ్ముతూ పట్టుబడిందని అన్నారు. మహిళ దగ్గర నుండి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. గుడుంబా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# కవి రాజుకు ఘన సన్మానం

*జూన్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:గత 37 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో విజిలెన్స్ మరియు సెక్యూరిటీ విభాగంలో సుదీర్ఘకాలం సేవలందించి అందరి మన్నలను పొందిన జీలకర్ర కవిరాజును సోమవారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయ సెక్యూరిటీ విభాగంలో ఘనంగా సన్మానించారు. ఉన్నతాధికారులతో అవార్డులు, రివార్డులు పొంది భద్రతా మరియు విజిలెన్స్ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కొనియాడారు. ఈ పదవీ విరమణ కార్యక్రమం కార్యక్రమం ఎస్ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుగా రీజియన్ లోని 9 డిపోల సెక్యూరిటీ సిబ్బంది మరియు హన్మకొండ హెడ్ క్వార్టర్ లోని సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించారు.

# 14. 17 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*రాయపర్తి ప్రభాతవార్త జూన్30*

ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే బీఆర్ఎస్ పార్టీ నీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పే చరిత్ర బిఆర్ఎస్ ది చేసి చూపించే నైజాం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికిఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి. రాయపర్తి మండల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా ఎంపీ కడియం కావ్యఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పని చేయాలీ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని నేడు రాయపర్తి మండల కేంద్రంలో !!!!!.!!!!! కోట్ల వ్యయంతో 20వేల మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాం నిర్మాణ పనుల శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి, పనులను ప్రారంభించినా రాష్ట్ర రెవేన్యూ శాఖ మాత్యులు పోంగులెటి శ్రీనివాస్ రేడ్డి, గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రేడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డీ గారు, వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గం ఝాన్సీ రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూరాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ధాన్యం నిల్వ చేసుకునేందుకు ఈ గోదాం నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు, ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని, పాలకుర్తి నియోజకవర్గానికి, 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొచం అని అన్నారు, రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు ఉన్న అభివృద్ధి ఆగదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పొలంలో నడుస్తుందని తెలిపారు, రాయపర్తి మండల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఎంపి కడియం కావ్య తెలిపారు గత 15లో రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని, ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని రాష్ట్రంలో 8 వేల 19 లక్షల కోట్ల అప్పు ఉన్న ఎన్నికల హామీలు ప్రజలకిచ్చిన మాట ప్రకారంగానే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్న ప్రజా సంక్షేమ ఆగదని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రేడ్డి తెలిపారు, పేద ప్రజలు అందరూ ఓట్లేసి గెలిపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికారులు, జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నార



# విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

శాయంపేట, జూన్ 30, (ప్రభాతవార్త)సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల "నర్సక్కపల్లి"లో పదవ తరగతి విద్యార్థిని ఏకు శ్రీవాణి ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం టిఫిన్ సమయంలో శ్రీవాణి వాష్ రూమ్ కు వెళ్ళి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం తెలుస్తుందని, ఈ ఆత్మహత్య గల కారణాలు తెలుసుకొని ఈ ఆత్మహత్య కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనీవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాబుద్ధులు నేర్చుకునే సంక్షేమ పాఠశాలలో ఇలా జరగడం బాధాకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకుల పైన ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పి శ్రీకాంత్, ఎన్ అనిల్ పాల్గొన్నారు.